## యౌవన స్త్రీల

# స్వంత అభివృద్ధి



## దేవునికి సాక్షిగా నిలుచుట

# జీవముతో ఉన్న క్రీస్తు

## అపోస్తులుల యొక్క సాక్ష్యము
## కడవరి దిన పరిశుద్ధుల యేసుక్రీస్తు సంఘము

రెండువేల సంవత్సరముల క్రితము పుట్టిన యేసు జన్మమును మనము కొనియాడుచుండగా, యదార్థమైన సాటిలేని అతని జీవితమును గూర్చి మరియు అనంతమైన సుగుణములగల అతని యొక్క గొప్ప ప్రాయశ్చిత్తార్థ త్యాగమును గూర్చి మేము సాక్ష్యమిచ్చుచున్నాము. ఈ భూమి పైన నివసించిన వారు మరియు జీవించబోవు వారెవరు కూడా ఇంతటి గొప్పైన ప్రభావము కలిగియుండలేదు.

అతడు పాత నిబంధన యొక్క గొప్ప యెహోవా, క్రొత్త నిబంధన యొక్క మెస్సీయా అతని తండ్రి యొక్క దర్శకత్వాన, అతడు ఈ భూమిని సృష్టించెను. "సమస్తమును, ఆయన మూలముగా కలిగెను; కలిగియున్నదేదియు ఆయన లేకుండ కలుగలేదు." (యోహాను 1:3) పాపము చేసినవాడు కానప్పటికిని, సమస్త నీతిని నెరవేర్చుటకై అతడు బాప్తిస్మము పొందెను. అతడు మేలు చేయుచు సంచరించుచుండెను. (అపో.కా. 10:38), అయినను తృణీకరింపబడెను. అతని సువార్త శాంతి మరియు సమాధానము యొక్క వర్తమానము. అతని మాదిరి అందరు నడుచుకొనవలెనని అందరిని అతడు వేడుకొనెను. అతడు రోగులను స్వస్థపరచుచు, గ్రుడ్డివారు చూచునట్లుగా చేయుచూ మరియు మరణించిన వారిని లేపుచు పాలస్తీనా మార్గములలో సంచరించుచుండెను. అతడు నిత్యత్వము యొక్క సత్యములను, మర్త్యత్వము పొందక మునుపు స్థితి యొక్క వాస్తవికతను, ఈ భూమి పైమన జీవితము యొక్క ఉద్దేశము, మరియు రాబోవు జీవితములో దేవుని యొక్క కుమారులు మరియు కుమార్తెల కొరకై సంభవనీయమైన వాటిని నేర్పెను.

అతని గొప్పదైన ప్రాయశ్చిత్తార్థ త్యాగమును జ్ఞప్తి తెచ్చుటకై అతడు సంస్కారమును ఏర్పరచెను. అతడు కల్పితమైన నేరములకై నిందింపబడెను, మరియు బంధింపబడెను, అల్లరి మూకను తృప్తిపరచుటకై దోషియని తీర్పుగొనెను.. మరియు కల్వరి సిలువ పైన మరణించుటకై ఉంచగొనెను. సమస్త మానవాళి పాపములకు ప్రాయశ్చిత్తము చేయుటకై అతడు తన జీవితమునిచ్చెను. ఎప్పటికిని ఈ భూమిపై జీవించువారందరి కొరకై ఒక గొప్ప బహుమానమునకు ప్రతినిధిగా ఉండెను.

సమస్త మానవ చరిత్రకు కేంద్రమైనట్టి అతని జీవితము, బెత్లెహేములో ఆరంభము కాలేదు. లేక కల్వరిలో ముగియ లేదని మేము గంభీరముగా సాక్ష్యమిచ్చుచున్నాము. అతడు, తండ్రి యొక్క తొలి సంతానము, శరీరధారుడైన ఏకైక కుమారుడు, ఈ లోకము యొక్క రక్షకుడు.

అతడు నిద్రించిన వారిలో ప్రథమ ఫలముగా నుండుటకై సమాధిలో నుండి లేచెను. (1 కొరింథీయులు 15:20) లేచిన ప్రభువుగా అతని జీవితములో అతడు ప్రేమించిన వారిని దర్శించెను. ప్రాచీన అమెరికాలోనున్న అతని వేరే గొర్రెల (యోహాను 10:16) మధ్య కూడా అతడు పరిచర్య చేసెను. ఈ నవీన ప్రపంచములో, అతడు మరియు అతని తండ్రి బాలుడైన జోసెఫ్ స్మిత్‌కు ప్రత్యక్షమైరి. ఎంతో కాలముగా వాగ్దానము చేసిన దానిని కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన యేర్పాటును బట్టి (ఎఫెసి 1:10) జరిగించెను.

జీవముతో ఉన్న క్రీస్తును గూర్చి, ప్రవక్త జోసెఫ్ ఈ విధముగా వ్రాసెను. అతని కన్నులు అగ్ని జ్వాలవలె ఉండెను. అతని తల వెంట్రుకలు స్వచ్ఛమైన హిమము వలె తెల్లగా ఉండెను. అతని ముఖము సూర్యుని యొక్క ప్రకాశము కంటే ఎక్కువగా ప్రకాశించెను. మరియు అతని స్వరము గొప్ప జలప్రవాహముల వంటిది, ఎక్కువగా ఉండెను.. యెహోవా స్వరము కూడా, ఈ విధముగా అనుచుండెను.

"నేను మొదటివాడను మరియు కడపటివాడనైయున్నాను. నేను జీవించువాడనైయున్నాను.. నేను వధింపబడినవాడనైయున్నాను. తండ్రి వద్దను మీ ఉత్తరవాదినై యున్నాను." (D&C 110:3 - 4)

అతని గూర్చి ప్రవక్త కూడా ప్రకటించెను." మరియు ఇప్పుడు, అతనిని గూర్చి ఇవ్వబడిన ఎన్నో సాక్ష్యముల పిదప, అతనిని గూర్చి మేము మిచ్చుచున్నట్టి చిట్టచివరి సాక్ష్యము, అతడు జీవించుచున్నాడనునదియే!"

"దేవుని యొక్క కుడి పార్శ్వమందు అతడు ఉండుట మేము చూచితిమి.. మరియు అతడు తండ్రి యొక్క ఏకైక అద్వితీయ కుమారుడని ప్రకటించు ఒక స్వరమును మేము వింటిమి."

"సర్వమును ఆయన యందు, ఆయన ద్వారాను, ఆయనను బట్టియు ప్రపంచములు, సృష్టింపబడెను. మరియు నివాసులు దేవుని అద్వితీయ కుమారులు మరియు కుమార్తెలైయున్నారు."
(D&C 76: 22 -24)

క్రీస్తు యేసే ముఖ్యమైన మూలరాయియై యుండగా అపోస్తలులను మరియు ప్రవక్తలను వేసిన పునాది మీద అతని యాజకత్వము మరియు అతని సంఘము భూమి పైన పునరుద్ధరింపబడెను అని గంభీర వాక్యంలో అతనిని గూర్చి మేము ప్రకటించుచున్నాము. (ఎఫెసి 2:20)

ఏదో ఒక రోజు ఈ భూమి పై అతడు తిరిగి రానైయున్నాడని మేము సాక్ష్యమిచ్చుచున్నాము. "యెహోవా యొక్క మహిమ బయలుపరచబడును. ఒకడును తప్పకుండ సర్వశరీరులు దాని చూచెదరు." (యెషయా 40:5) అతడు రాజులకు రాజై పరిపాలించును మరియు ప్రభువులకు ప్రభువై ఏలును. ప్రతి మోకాలును వంగును మరియు ఆయన ముందర స్తుతించుట ప్రతి నాలుకయు మాట్లాడును. మన క్రియల చేత మరియు మన హృదయవాంఛల ప్రకారము ప్రతి ఒక్కరము అతనిచే తీర్పుపొందుటకై నిలిచెదము.

యేసు జీవముతో యున్న క్రీస్తని, దేవుని యొక్క అమర్త్యుడైన దేవుని కుమారుడని అతడు గొప్ప రాజైన ఇమ్మానుయేలు, తన తండ్రి కుడి పార్శ్వమందు ఈనాడు నిలిచియున్నాడు. అతడు ఈ లోకమునకు వెలుగు, జీవము మరియు నిరీక్షణమైయున్నాడు. అతని మార్గము ఈ జీవితములో సంతోషము వైపు నడిపించుటకును మరియు రాబోవు లోకములో నిత్య జీవితము వైపు నడిపించుటకును త్రోవమై యున్నది. అతని చేత క్రమముగా నియమించబడిన అపోస్తలులుగా మేము సాక్ష్యమిచ్చుచున్నాము.

సాటిలేని బహుమానమైన అతని దివ్యమైన కుమారుడైై దేవునికి కృతజ్ఞతలు.

ప్రధాన అధ్యక్షత్వము :



పన్నెండుమంది కోరము









**క్రీస్తు** *నొద్దకు రమ్ము, మరియు*
*ఆయనలో పరిపూర్ణుడవు కమ్ము*
*( మొరోనై 10:32).*

# ప్రపంచమునకు ఒక ప్రకటన

ప్రధాన అధ్యక్షత్వము మరియు యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘము యొక్క పన్నెండు మంది అపొస్తలుల యొక్క సలహా మండలి

**మే**ము యేసుక్రీస్తు యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము యొక్క **ప్రధాన అధ్యక్షత్వము** మరియు పన్నెండుమంది అపొస్తలుల సలహా మండలి గంభీరముగా ప్రకటించుచున్నదేమనగా స్త్రీ మరియు పురుషుల మధ్య వివాహము దేవుని చేత నియమించబడినది మరియు సృష్టికర్త ప్రణాళిక అయిన తన పిల్లల యొక్క నిత్య గమ్యమునకు కుటుంబము కేంద్రమైయున్నది.

**మా**నవులందరూ—స్త్రీ మరియు పురుషుడు—దేవుని యొక్క స్వరూపములో సృష్టించబడిరి. ప్రతీఒక్కరు పరలోక తల్లిదండ్రులకు ప్రియమైన ఆత్మకుమారుడు మరియు కుమార్తె అయియున్నారు మరియు, అటులనే, ప్రతీఒక్కరూ ఒక దైవిక స్వభావము మరియు గమ్యమును కలిగియున్నారు. స్త్రీ పురుషత్వమునకు ముందు లోకమునందు, మర్త్యత్వమునందు, మరియు నిత్యత్వమునకు లింగభేదము అత్యవసరమైన విశిష్ట లక్షణము.

**మర్త్యత్వమునకు ముందు రాజ్యములో** ఆత్మ కుమారులు మరియు కుమార్తెలు దేవుని ఎరిగి మరియు వారి నిత్యుడగు తండ్రిగా ఆరాధించిరి. మరియు ఆయన ప్రణాళిక అయిన భౌతిక శరీరము పొందగలుగుటకు మరియు పరిపూర్ణతవైపు సాగిపోవు భూలోక అనుభవమును గడించుటకు మరియు అను లేక అతని దైవిక గమ్యమైన నిత్యజీవ వారసత్వమును సంపూర్ణముగా గ్రహించుటకు అంగీకరించిరి. సంతోషము కొరకైన ఈ దైవిక ప్రణాళిక కుటుంబ బాంధవ్యములను మరణము తరువాత కూడా శాశ్వతముగా ఉండునట్లు చేయును. దేవాలయములందుండు పవిత్ర విధులు మరియు నిబంధనలు ప్రతివారు దేవునియొక్క సన్నిధికి తిరిగి వెళ్ళుటకు మరియు కుటుంబాలకు నిత్యము కలిసియుండుటకు సహాయము చేయును.

**భ**ర్త మరియు భార్యగా మాతృత్వము గూర్చి వారి సామర్ధ్యమునకు సంబంధించిన **మొదటి ఆజ్ఞను** దేవుడు ఆదాము మరియు హవ్వకు ఇచ్చెను. మేము ప్రకటించునదేమనగా దేవుడు భూమిని నింపుమని మరియు విస్తరించుమని ఆయన బిడ్డలకిచ్చిన ఆజ్ఞ ఇప్పటికీ అమలులోనున్నదని మేము ప్రకటించుచున్నాము. పిల్లలను పుట్టించు పవిత్ర శక్తులు చట్టబద్ధముగా భార్య మరియు భర్తగా వివాహము చేయబడిన స్త్రీ మరియు పురుషుని, మధ్య మాత్రమే వినియోగించబడవలెనని ప్రభువు ఆజ్ఞ ని మేము ప్రకటించుచున్నాము.

**మ**నుష్య జీవితము సృష్టించుటకు నిర్ణయించు సాధనములు దైవికముగా నిర్ణయించబడినవని మేము ప్రకటించుచున్నాము. జీవితము యొక్క పవిత్రతను మరియు దేవుని నిత్యమగు ప్రణాళికలో దాని ప్రాధాన్యతను **మేము రూఢిపరచుచున్నాము.**

**భర్త మరియు భార్య** ఒకరికొకరు మరియు వారి పిల్లల కొరకు ప్రేమను మరియు భద్రతను కల్పించుటకు పవిత్రమైన బాధ్యతను కలిగియున్నారు. "పిల్లలు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము" (కీర్తనలు 127:3). తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రేమతో, మరియు నీతియందు, వారి శారీరక మరియు ఆత్మీయ అవసరతలను సమకూర్చుకొనుటకు, ఒకరికొకరు సేవచేసుకొనుటకు వారికి బోధించుటకు, దేవునియొక్క ఆజ్ఞలను గ్రహించి మరియు వారు ఎక్కడ నివసించినను శాసనములకు విధేయులుగా ఉండుటకు వారి పిల్లలను పెంచు పవిత్ర విధిని కలిగియున్నారు. భర్తలు మరియు భార్యలు—తల్లులు మరియు తండ్రులు—ఈ బాధ్యతల నిర్వహణ కు దేవుని యెదుట లెక్క అప్పగించవలసిన వారైయున్నారు.

**కుటుంబము** దేవునిచేత నియమించబడినది. ఆయన నిత్యప్రణాళికకు స్త్రీ మరియు పురుషుని మధ్య వివాహము అత్యవసరమైనది. పిల్లలు వివాహబంధమునందు జన్మించవలెను మరియు పూర్తి విశ్వాసముతో వివాహ ప్రమాణములను గౌరవించు తల్లి మరియు తండ్రిచే పెంచబడవలెను. ప్రభువైన యేసుక్రీస్తు యొక్క బోధనలపై పునాది వేయబడిన కుటుంబ జీవితములో సంతోషము మరింత అధికముగా పొందబడును. విశ్వాససూత్రములు, ప్రార్థన, పశ్చాత్తాపము, క్షమాపణ, గౌరవము, ప్రేమ, దాతృత్వము, పని మరియు ఆరోగ్యకర మంచైన, వినోదాత్మకమైన కార్యక్రమములపై విజయవంతమైన వివాహములు మరియు కుటుంబములు స్థాపించబడి మరియు నిర్వహించబడును. దైవిక ఉద్దేశ్యముతో, తండ్రులు నీతి మరియు ప్రేమతో వారి కుటుంబములపై అధ్యక్షత వహించి మరియు వారి జీవితము యొక్క అవసరతలను అందించి మరియు వారి కుటుంబములను కాపాడవలెను. తల్లులు వారి పిల్లల పోషణకు ప్రాథమికముగా బాధ్యులు. ఈ పవిత్ర బాధ్యతలలో తండ్రులు మరియు తల్లులు సమాన భాగస్థులుగా ఒకరికొకరు సహాయము చేసుకొనుటకు ఉంచబడిరి. అనారోగ్యత, మరణము లేదా ఇతర సంఘటనలు వ్యక్తిగత సంధానమును అవశ్యము చేయును. ఇతర కుటుంబసభ్యులు అవసరమైనప్పుడు వారి సహకారమును అందించవలెను.

**వ్య**క్తులు పవిత్రత నియమము యొక్క నిబంధనలను అతిక్రమించినచో, భార్య లేదా భర్తను కాని లేక భర్త భార్యను కాని, లేక పిల్లలను దూషించినచో లేక బాధ్యతలను నిర్వర్తించుటలో విఫలమగుటలో వారు ఒకరోజు దేవుని యెదుట లెక్క అప్పగించవలసినవారై యుందురని అట్టి వ్యక్తులను **మేము హెచ్చరించుచున్నాము**. మేము ఇంకను కుటుంబముల యొక్క విచ్ఛిన్నము వ్యక్తులపైన, సమాజములపైన, దేశములపైన ప్రాచీన మరియు నవీన ప్రవక్తలచే ప్రవచించబడిన విపత్తులను తెచ్చునని హెచ్చరించుచున్నాము.

**కు**టుంబమును సమాజము యొక్క ప్రాథమిక ప్రమాణముగా గ్రహించి మరియు బలపరచుటకు రూపొందించబడిన ప్రమాణములను హెచ్చించుమని బాధ్యతగల పౌరులకు మరియు ప్రభుత్వ అధికారులకు **మేము పిలుపునిచ్చుచున్నాము.**

ఈ ప్రకటన సెప్టెంబరు 23, 1995న సాల్ట్ లేక్ సిటీ, యూటాలో అధ్యక్షులు గార్డన్ బి. హింక్లీ ఉపశమన సమాజ జనరల్ సభలో చదవబడినది.

© 2003 by Intellectual Reserve, Inc.

# విషయసూచిక

జీవముతో ఉన్న క్రీస్తు:
ముందు కవరు లోపల అపోస్తులుల
యొక్క సాక్ష్యము . . . . . . . . . . . . . . . . . . . . . ముఖ చిత్రం లోపల
కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన . . . . . . . . . . . . . . . . . . . . . ii
స్వంత అభివృద్ధికి స్వాగతము . . . . . . . . . . . . . . . . . . . . . . . . 1
యౌవనుల బలము కొరకు ప్రమాణములు . . . . . . . . . . . . . . . . . . 2
యౌవన స్త్రీల సమాచారం . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 5
యౌవన స్త్రీల ఉద్దేశము మరియు చిహ్నము . . . . . . . . . . . . . . . . . 6
యౌవన స్త్రీల కొరకు క్లుప్తమైన వివరణ . . . . . . . . . . . . . . . . . . . 7
ఎట్లు ప్రారంభించవలెను . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 9
యౌవన స్త్రీల విలువ అనుభవములు మరియు ప్రణాళికలు . . . . . . . 11
విశ్వాసము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 12
దేవ స్వభావము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 19
వ్యక్తిగత విలువ . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 26
జ్ఞానము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 33
ఎన్నిక మరియు జవాబుదారిత్వము . . . . . . . . . . . . . . . . . . . 40
మంచి కార్యములు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 47
న్యాయబుద్ధి . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 54
నా సాక్ష్యము . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 61
యౌవన స్త్రీత్వపు గుర్తింపు . . . . . . . . . . . . . . . . . . . . . . . . 63
అభివృద్ధి కొనసాగింపు . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 64
విషయ సూచిక. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 65
స్వంత అభివృద్ధి నివేదిక కాగితము . . . . . . . . . . . . . . . . . . . . 67
స్వంత అభివృద్ధి సాధించిన యోగ్యతా పత్రము . . . . . . . . . . . . . . 68
స్వంత అభివృద్ధి యొక్క ముగింపు సిఫారసు
మరియు వెనుక కవరు లోపల పేజీలో . . . . . . . .వెనుక చిత్రం లోపల

ఈ స్వంత అభివృద్ధి పుస్తకము చెందినవారు

---

*యౌవనస్తురాలి సంతకము*

# స్వంత అభివృద్ధికి స్వాగతము

నీవు పరలోకపు తండ్రి యొక్క ఒక ప్రియమైన కుమార్తెవు, మహిమకరమైన మరియు పరిశుద్ధమైన ఉద్దేశ్యము కొరకు ఈ ప్రత్యేక సమయమందు భూమికి వచ్చుటకు సిద్ధపరచబడితివి. మంచి కొరకు నీ బలమును మరియు ప్రభావమును ఉపయోగించుటకు ఘనమైన పిలుపును నీవు కలిగియున్నావు. నీ దైవిక మిషనును నెరవేర్చుటకు నీకు సహాయపడు తలాంతులు మరియు సామర్ధ్యములతో నీ ప్రియమైన పరలోకపు తండ్రి నిన్ను ఆశీర్వదించెను. వ్యక్తిగత ప్రార్ధన, లేఖన పఠనము, ఆజ్ఞలకు విధేయత, మరియు ఇతరులకు పరిచర్య చేయుట ద్వారా నీవు ఈ బహుమానములను వృద్ధిచేయగలవు.

మీ కుటుంబమును, ఇతర యౌవన స్త్రీలను, మరియు మీరు సహవాసము చేయు యౌవన పురుషులను దీవించుటకు మరియు బాగుచేయుటకు మీ ప్రభావమును ఉపయోగించుము. స్త్రీత్వమును గౌరవించుము, యాజకత్వమును బలపరచుము, మరియు విశ్వాసమైన మాతృత్వమును మరియు పితృత్వమును నిలువ చేయుము.

స్వంత అభివృద్ధిలో మీరు పాల్గొనినప్పుడు, క్రీస్తునొద్దకు వచ్చుటకు ప్రయత్నించుచున్న వేల మంది ఇతర యౌవన స్త్రీలతో మీరు చేరి, "అన్ని సమయములలో మరియు అన్ని విషయములలో మరియు అన్ని స్థలములలో దేవునికి సాక్షులుగా నిలిచెదరు" (మోషైయ 18:9). మీ తల్లితండ్రుల సలహా గైకొని, స్త్రీ సుగుణములను అలవర్చకొనుటకును, ఆత్మీయముగా ఎదుగుటకును మరియు మీరు దైవిక శక్తిని పొందుటకును సహాయపడు లక్ష్యములను ప్రార్ధనాపూర్వకముగా ఎంచుకొనవలెను. దేవాలయపు పవిత్రమైన విధులను పొందుట కొరకు సిద్ధపడుట ద్వారా, విశ్వాసురాలైన భార్యగా మరియు తల్లిగా ఉండుటకును మరియు ఇంటిని, కుటుంబమును బలపరుచుటకును యౌవన స్త్రీగా నీ సమయమును తెలివిగా ఉపయోగించుకొనుము.

ప్రథమ అధ్యక్షత్వము

# యౌవనుల బలము కొరకు ప్రమాణములు

ప్రథమ అధ్యక్షత్వము నీ యొక్క ప్రతిదిన నిర్ణయముల కొరకు సూచనలను ఏర్పరచెను. ఈ ప్రమాణములను పాటించుటకు ఎన్నుకొనుట సంతోషము కలుగచేయును మరియు దేవాలయ ఆశీర్వాదముల కొరకు మీరు యోగ్యులగుటకు సహాయపడును. యౌవనుల బలము కొరకు కరపత్రమునందు వివరించబడినట్లుగా వాటిని అభ్యసించవలెను. తరచూ వాటిని తిరిగి చూచుకొనుము. వాటియందు జీవించుటకు నిశ్చయించుకొనుము. నీవు దీనిని చేసినప్పుడు నీ యొక్క ఉదాహరణ నీ కుటుంబమును మరియు నీవు సహవాసియైన యౌవన పురుషులను మరియు యౌవన స్త్రీలను బలపరచును. ఆ ప్రమాణములివి:

### కర్తృత్వము మరియు జవాబుదారిత్వము

నీ యొక్కపరిస్థితులు ఏవైనప్పటికిని, సంతోషము మరియు నీతిని ఎంచుకొనుము. నీవు ఎన్నుకొనిన వాటికి బాధ్యతను అంగీకరించుము. నీ యొక్క శక్తి మరియు సామర్థ్యములను అభివృద్ధి పరుచుకొని, మరియు వాటిని మంచి కొరకు ఉపయోగించుము. సోమరిగా యుండకుము మరియు కష్టపడి పనిచేయు కోరిక కలిగియుండుము.

### కృతజ్ఞత



నీవు చేయుచున్నవి మరియు చెప్పుచున్న వాటన్నిటిలో కృతజ్ఞతా స్వభావము కలిగి యుండుము. నీ యొక్క ఆశీర్వాదముల గురించి దేవునికి కృతజ్ఞత చెల్లించుము, మరియు నీకు సహాయపడిన ఇతరులను అభినందించుము.

### విద్యాభ్యాసము

లోకములో మంచి శక్తిగా యుండుట కొరకు సిద్ధపడుము. ఒక విద్యను పొందుము, మరియు నేర్చుకొనుట కొరకు ఉత్సాహము కలిగియుండుము. సెమినరీకి (బడికి) హాజరగుము.

### కుటుంబము

సంతోషకరమైన గృహనిర్మాణమునకు నీ వంతు పనిచేయుము. నీ తల్లితండ్రులను సన్మానించుము, మరియు నీ సహోదరులు మరియు సహోదరీలతో నీ యొక్క సంబంధమును అభివృద్ధిపరచుకొనుము.

### స్నేహితులు

మీ ఉన్నతమైన ప్రమాణములను పంచుకొను స్నేహితులను ఎన్నుకొనుము. ప్రతి ఒక్కరిని దయతో మరియు గౌరవముతో ఆదరించుము. ఇతర విశ్వాసములకు చెందిన స్నేహితులను సంఘ ఉత్సాహకార్యక్రమములకు ఆహ్వానించుము. క్రొత్తగా బాప్తీస్మము పొందిన వారికొరకు మరియు నిరుత్సాహవంతులకొరకు వెళ్ళుము.

### వస్త్రధారణ మరియు రూపము

దేవునికిని మరియు నీకును గౌరవమును తెచ్చు విధముగా వస్త్రములను ధరించుము. ఏ సందర్భములోను నీ దుస్తుల ప్రమాణములను కించపరచకుము. పచ్చబొట్లు మరియు శరీరమును పొడుచు కొనుట ద్వారా నీ శరీరమును వికారము చేయకుము.

### వినోదము మరియు ప్రసార సాధనములు

వికాసము కలిగించు వినోదమును ఎంపిక చేసుకొనుము. నీచమైన, దుర్నీతి, దౌర్జన్యము లేక ఏవిధమైన అశ్లీలమైన వాటినైనను మానుకొనుము. దేవుని యొక్క ప్రమాణములను స్వాధీన పరుచుకొనుటకు ఒప్పగించుకొనుము.

### సంగీతము మరియు నృత్యము

పరలోకపు తండ్రికి దగ్గరగుటకు నీకు సహాయపడు సంగీతమును వినుము. దుర్నీతిని ప్రోత్సహించు, దౌర్జన్యమును మహిమపరచు లేక కోపము పుట్టించు భాషను ఉపయోగించు సంగీతమును వినకుము. నృత్యము చేయునప్పుడు, పూర్తి శరీరస్పర్శను సూచించు కదలికలను మానివేయుము.

### భాష

ఇతరులను పెంపొందించు, ప్రోత్సహించు మరియు అభినందించు భాషనుపయోగించుము. దేవుడు మరియు యేసు క్రీస్తు యొక్క పేర్లను భక్తితో మరియు గౌరవముతో ఉపయోగించుము. అపవిత్రమైన, అసభ్యమైన, లేక అనాగరికమైన భాష లేక సంజ్ఞలను ఉపయోగించకుము.

### సహవాసము

కనీసము మీకు 16 సంవత్సరాల వయస్సు వచ్చు వరకు సహవాసము చేయకూడదు. ఉన్నత ప్రమాణాలు గలవారితో మాత్రమే సహవాసము చేయుము. మీరు సహవాసము ప్రారంభించినప్పుడు, సమూహములుగాను లేక రెండు మూడు జంటలుగాను వెళ్లుము. ప్రభువు యొక్క ఆత్మకు సన్నిహితముగానుండుటకు మీకు సహాయపడు ప్రోత్సాహకార్యక్రమములను మీరు తయారు చేసుకొనవలెను.

### లైంగిక పవిత్రత

లైంగిక పరిశుద్ధతను నీవు కాపాడుకోవలెను. వివాహమునకు ముందు ఎటువంటి లైంగిక సంబంధములు కలిగియుండరాదు. లైంగిక భావములను పేరేపించు మాటలు లేక ప్రోత్సాహ కార్యక్రమములలో పాల్గొనకూడదు. స్వలింగ సంపర్క కార్యక్రమములలో పాల్గొనకూడదు. బలత్కారము, వావివరసలేని వ్యభిచారము లేక ఇతర లైంగిక దురాచారములకు నీవు బలియైనయెడల సహాయమును కోరుము.

## పశ్చాత్తాపము

నీవు పశ్చాత్తాపము చెందినప్పుడు రక్షకుని యొక్క ప్రాయశ్చిత్తము ద్వారా, నీవు క్షమాపణను పొందగలవు మరియు నీ పాపములు కడుగ వేయబడగలవు. నీ పాపములను ప్రభువు వద్ద మరియు నీవు తప్పిదము చేసిన వారి వద్ద ఒప్పుకొనుము. పాపములు తీవ్రమైనవి అయిన యెడల, వాటిని నీవు నీ బిషప్పు వద్ద కూడా ఒప్పుకొనవలసిన అవసరమున్నది.

## నిజాయితీ

నీతోను, ఇతరులతోను, మరియు ప్రభువుతోను నిజాయితీగా ఉండుము. అసత్యము సరియైనదనుటకు హేతువాదము చేయరాదు.

## సబ్బాతుదినమును ఆచరించుట

ప్రభువును ఆరాధించుటకు, సంఘమునకు హాజరగుటకు, మీ కుటుంబముతో సన్నిహితముగా నుండుటకు, మరియు ఇతరులకు సహాయపడుటకు సబ్బాతును ఉపయోగించుము. సబ్బాతునాడు వినోదమును వెదకరాదు లేదా డబ్బు ఖర్చు చేయరాదు. సాధ్యమైనప్పుడు, ఆదివారము పనిచేయుట మానివేయుము.

## దశమభాగములు మరియు అర్పణలు

4 పూర్తి దశమభాగమును ఇష్టపూర్వకముగా చెల్లించుము. దశమభాగ పరిష్కారమునకు హాజరగుము. ఉపవాస చట్టమునకు లోబడియుండుము.

## శారీరక ఆరోగ్యము

బుద్ధివాక్యమును పాటించుము. పుష్టికరమైన ఆహారమును భుజించుము, క్రమముగా వ్యాయామమును చేయుము, మరియు తగినంతగా నిద్రపొమ్ము. మత్తుమందులు, మద్యపానము, కాఫీ, టీ లేక పొగాకు ఉత్పత్తులను ఉపయోగించకూడదు. ఔషధనిర్ణయమును దుర్వినియోగము చేయుట లేక విరుద్ధమైన మందులను అక్రమముగా ఉపయోగించుట చేయరాదు.

## ఇతరులకొరకు సేవ

మీ సంఘ నియామకములలోను మరియు మీ ఇంటిలోనూ, పాఠశాలలోనూ మరియు సమాజములోనూ ఇతరులకు పరిచర్య చేయుము. ఎవరికి పరిచర్య చేయవలెనో మరియు వారి అవసరాలను తీర్చుటకు ఏ విధముగా సహాయపడవలెనో తెలుసుకొనుటకొరకు ప్రతిరోజు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును వెదకుము.

## విశ్వాసముతో ముందుకు సాగుము

ప్రభువునకు మరియు ఆయన సంఘమునకు యదార్ధముగా నుండుము. క్రమముగా ఏకాంతముగా ప్రార్థించుము మరియు లేఖనములను చదువుము. నీ నిబంధనలను పాటించుము మరియు ఆత్మ యొక్క మెల్లని స్వరములను వినుము. నీ శోధనలను మరియు సవాళ్లను ఎదుర్కొనుటకు ప్రభువు నీకు సహాయము చేయును.

# యౌవన స్త్రీల సమాచారము

మేము మమ్ములను
ప్రేమించు మా పరలోకపు తండ్రి యొక్క కుమార్తెలము. ఆయన
మమ్ములను ప్రేమించుచున్నాడు మరియు మేము ఆయనను
ప్రేమించుచున్నాము. మేము యౌవన స్త్రీల విలువలందు
జీవించుటకు ప్రయత్నించుచూ "అన్ని సమయములలో మరియు
అన్ని విషయములలో మరియు అన్ని స్థలములలో దేవునికి
సాక్షులుగా నిలిచెదము" (మోషైయ 18:9), అవి:

విశ్వాసము

దేవ స్వభావము

వ్యక్తిగత విలువ

జ్ఞానము

ఎన్నిక మరియు జవాబుదారిత్వము

మంచికార్యములు మరియు

న్యాయబుద్ధి

ఈ విలువలను అంగీకరించుటకు మరియు
వీటిపై పనిచేయుటను మేము నేర్చుకొనినప్పుడు,
మేము కుటుంబము మరియు గృహమును బలపరచుటకు,
పరిశుద్ధ నిబంధనలు చేసి పాటించుటకు, దేవాలయపు విధులు పొందుటకు,
మరియు ఘనత గల ఆశీర్వాదములను ఆనందించుటకు
సిద్ధపడియుండెదమని మేము నమ్ముచున్నాము.

# యౌవన స్త్రీల ఉద్దేశము మరియు చిహ్నము

సత్యము మరియు నీతి కొరకు నిలబడుట • యౌవన స్త్రీలు •



"సత్యము మరియు నీతి కొరకు నిలబడుట" అనునది యౌవన స్త్రీల ఉద్దేశము. యౌవన స్త్రీల చిహ్నము యౌవన స్త్రీల ఉద్దేశముచేత చుట్టబడిన కాగడా. ఆ కాగడా క్రీస్తు యొక్క వెలుగును సూచించునదై అందరిని "క్రీస్తు నొద్దకు రమ్ము" అని ఆహ్వానించుచున్నది. (మొరోనై 10:32) ఆయన ఆజ్ఞలను పాటించుట ద్వారా క్రీస్తు యొక్క వెలుగునకు మాదిరిగా ఉండుటకు అది యౌవన స్త్రీలనందరిని ఆహ్వానించును.

# యౌవన స్త్రీల క్లుప్తమైన వివరణ

*ప్రభువైన యేసు క్రీస్తు యొక్క బోధనలు నేర్చుకొని మరియు మీ జీవితములో అన్వయించుకొనుటకు స్వంత అభివృద్ధి కార్యక్రమము సహాయపడును, పరిశుద్ధ దేవాలయ నిబంధనలను చేయుటకు, మరియు కుటుంబాలను బలపరచుటకు మిమ్ములను సిద్ధపరచును.*

నీవెవరు, ఇక్కడ భూమి మీద ఎందుకున్నావు, మరియు నీవు దేవాలయమునకు వెళ్ళి పరిశుద్ధ నిబంధను చేయుటకు సిద్ధపడుదినము కొరకు, దేవుని కుమార్తెగా నీవు ఏమి చేయవలసియున్నది పూర్తిగా తెలుసుకొనుటకు "స్వంత అభివృద్ధి కార్యక్రమము" యౌవన స్త్రీల ఏడు విలువలను ఉపయోగించును. విశ్వాసము గల స్త్రీగా, భార్యగా, తల్లిగా మరియు దేవుని రాజ్యములో నాయకురాలుగా నీ భవిష్యత్ పాత్రల కొరకు సిద్ధపడుటకు అది నీకు సహాయపడును. పని చేయుటకు సమ్మతింపచేసి, వాటిని కొనసాగించుటకు మరియు నీ యొక్క అభివృద్ధిని ఒక నాయకునికి లేదా తండ్రి (తల్లి )కి వివరించుటకు ఆ కార్యక్రమము నీకు బోధించును. నీ జీవితాంతము నేర్చుకొనుటకు మరియు స్త్రీగా అభివృద్ధి పరుచుకొనుటకు నీవు ఉపయోగించే పద్ధతులివి.

ప్రాథమికము నుండి నీవు వృద్ధి పొందిన తరువాత లేదా నీ యొక్క బాప్తీస్మము సమయమున నీవు 12 మరియు 18 వయస్సుల మధ్య యుండిన యెడల "స్వంత అభివృద్ధి కార్యక్రమమును" నీవు ప్రారంభించ వచ్చును. 'స్వంత అభివృద్ధి' కార్యక్రమమును పూర్తి చేయుటకు, నీవు చేయవలసినవి:

- యౌవనుల బలము కొరకు లోని ప్రమాణములను జీవించుము. మీ యొక్క బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుడు మౌఖిక సంభాషణలో దీనిని సరిచూచును.
- ఆరు విలువల అనుభవములు మరియు ఒక విలువ ప్రణాళిక, ఏడు విలువలలో ప్రతి దానిని పూర్తి చేయుము.
- ఒక వ్యక్తిగత దినచర్య పుస్తకమునుంచుము.
- రక్షకుడైన యేసు క్రీస్తు యొక్క నీ సాక్ష్యమును వ్రాయుము.

అవసరమైన వీటిని పూర్తి చేసిన తరువాత, బిషప్పు లేక శాఖా ధ్యక్షునితో యోగ్యత కొరకు మౌఖిక సంభాషణను అనుసరించి నీవు యౌవన స్త్రీత్వపు గుర్తింపును పొందుటకు అర్హత కలిగియుందువు.

స్వంత అభివృద్ధి కార్యక్రమమును ఏర్పాటు చేయుటలో మరియు పూర్తిచేయుటలో నీకు సహాయము చేయుటకు నీ తల్లితండ్రులను ఆహ్వానించుము. ఈ అనుభవాలను పంచుకొనుట వలన వారితో నీ బంధుత్వము బలపరచబడును.

ముందుగా తల్లితండ్రులు లేక యౌవన స్త్రీల నాయకుల యొక్క ముందు అనుమతితో నీ స్వంత పరిస్థితులు, ఆసక్తులు, మరియు అవసరాలకు అనుగుణముగా అనుభవాలను మరియు ప్రాజెక్టులను నీవు మార్చుకొనవచ్చును. ఇంటి వద్ద, సంఘములో, పాఠశాలలో, సెమినరీ వద్ద, మరియు సమాజములో నీవు చేయుచున్న మంచి కార్యములు 'స్వంత అభివృద్ధి కార్యక్రమము'లో భాగములు కావచ్చును.

నీవు ఉపశమన సమాజములో ప్రవేశించకముందు అవసరమైన వాటిని పూర్తిచేసినట్లయితే, నీ యొక్క స్వంత చరిత్రను వ్రాయుచూ, మోర్మన్ యొక్క గ్రంథమును చదువుచూ మరియు ఇతర యౌవ్వన స్త్రీలకు సహాయపడుచూ, అదనపు విలువ అనుభవములు మరియు ప్రణాళికలను పూర్తి చేయుచూ, నీవు అభివృద్ధి పొందుటకు కొనసాగించవచ్చు.

# ఎట్లు ప్రారంభించవలెను

1. నీవు ఆరు అనుభవములను (మూడు అవసరమైనవి మరియు మూడు ఎంపిక చేయదగినవి) మరియు యౌవన స్త్రీల ఏడు విలువలలో ప్రతిదాని యొక్క ఒక పది-గంటల ప్రాజెక్టును పూర్తిచేసెదవు. ఏ విలువైనను మరియు ఏ క్రమముతోనైనను నీవు పని ప్రారంభించవచ్చు.
2. ఒక విలువలో ఎంపిక చేయబడిన అనుభవములకు వెళ్ళేముందుగా ఆ విలువలోని మూడు అవసరమైన అనుభవాలను నీవు పూర్తిచేయుట మంచిది.
3. నీ స్వంత రీతిలో నీవు పనిచేయవచ్చు, కాని కనీసము ఒక అనుభవము లేక ప్రణాళికపై నీవు ఎల్లప్పుడు పని చేయుచుండవలెను. నీవు క్రమము తప్పకుండా పనిచేయుటకు సహాయపడు లక్ష్యములను నీకు నీవు ఏర్పరచుకొనవచ్చును, అవి ప్రతి నెల ఒక అనుభవము లేక ప్రణాళిక లేక ఒక సంవత్సరములో తొమ్మిదికి తక్కువ కాకుండా పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను.
4. ప్రతి విలువలో నీ స్వంతమైనవి రెండు విలువ అనుభవాల వరకు నీవు వ్రాయవచ్చును లేక ఇచ్చిన వాటిని నీకు తగినట్లుగా, స్వంత ఆసక్తులు, లక్ష్యములు లేక పరిస్థితులను మార్చుకొనుము. నీవు ప్రారంభించుటకు ముందు వీటిని నీ తల్లిదండ్రులు లేక ఒక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతిని పొందవలెను.
5. ఒక విలువలో అవసరమగు ఆరు అనుభవాలను ఆ విలువలోని ప్రణాళికను చేయక ముందే పూర్తిచేయుము.
6. నీవు ప్రారంభించుటకు ముందు ప్రతి విలువ ప్రణాళికను నీ తల్లితండ్రులు లేక ఒక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతి పొందవలెను.
7. నీ యొక్క విలువ ప్రణాళికలలో ఇతరమైనవి నీవు చేర్చవచ్చును, కాని నీ స్వంత సమయములో పతి ప్రణాళికకు తప్పనిసరిగా కనీసము పదిగంటలు తీసుకొనవలెను.
8. ఒక విలువ అనుభవమును లేక ఒక విలువ ప్రాజెక్టును నీవు పూర్తిచేసినప్పుడు, దానిని నీ తల్లితండ్రులు లేక ఒక యౌవన స్త్రీల నాయకురాలితో తిరిగి పరీక్షించుము. నీ యొక్క స్వంత అభివృద్ధి పుస్తకములో ఆ అనుభవమునకు వారిచే పొడి అక్షరములతో సంతకము చేయించవలెను. ఈ పుస్తకములో స్వంత అభివృద్ధి నివేదిక కాగితముపై నీ అభివృద్ధి యొక్క నివేదికనుంచుకొనుము (67 పేజీని చూడుము).

9. ఒక విలువలోని ప్రణాళికను మరియు అన్ని ఆరు అనుభవములను పూర్తిచేసినప్పుడు, ఈ పుస్తకములోని నీ స్వంత అభివృద్ధి సాధన యోగ్యతా పత్రముపై అతికించుటకు చిహ్నముగా (68 పేజీని చూడుము) చిన్న కాగితమును మీ నాయకురాలు నీకు బహూకరించును.

10. యౌవన స్త్రీగా ఉన్నంత కాలము నీ స్వంత అభివృద్ధికై పనిచేయుట మంచిది. నీవు నీ యౌవన స్త్రీత్వపు గుర్తింపును పొందిన తరువాత, నీ అభివృద్ధిని నీవు కొనసాగించుటకు 64 పేజీ లోని సూచనలను అనుసరించవలెను.

11. స్వంత అభివృద్ధి అవసరాలన్నింటిని నీవు పూర్తి చేసినప్పుడు, ఈ పుస్తకము యొక్క "యౌవన స్త్రీత్వపు గుర్తింపు" మరియు "అభివృద్ధి కొనసాగింపు" భాగములను నీ తల్లి తండ్రులు లేక నాయకురాలితో తిరిగి పరీక్షించవలెను (63-64 పేజీలను చూడుము).

# యౌవన స్త్రీల
# విలువ అనుభవములు
# మరియు ప్రాజెక్టులు

# విశ్వాసము

*విశ్వాసము విషయముల యొక్క పరిపూర్ణ జ్ఞానమును కలిగియుండుట కాదు; కాబట్టి మీరు విశ్వాసము కలిగియున్న యెడల మీరు చూడని, కానీ సత్యమైన సంగతుల కొరకు మీరు నిరీక్షించెదరు (ఆల్మా 32:21).*





నన్ను ప్రేమించు పరలోకపు తండ్రి యొక్క కుమార్తెను నేను. నా రక్షకుడైన యేసుక్రీస్తుపై కేంద్రీకరించబడిన ఆయన నిత్య ప్రణాళికయందు నేను విశ్వాసము కలిగియున్నాను.

# విశ్వాసము విలువ అనుభవాలు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము మరియు తేదీ వేయవలెను.*

_____ 1. లేఖనములనుండి మరియు జీవించుచున్న ప్రవక్తలనుండి విశ్వాసమును గురించి నేర్చుకొనుము. హెబ్రీయులకు 11, ఆల్మా 32:17–42, ఈథర్ 12:6–22, మరియు జోసఫ్ స్మిత్—చరిత్ర 1:11–20ను చదువుము. విశ్వాసముపై రెండు సాధారణ సమావేశముల ప్రసంగములను చదువుము. నీ జీవితములో ప్రార్థన అలవాటును ఏర్పరచుకొనుట ద్వారా నీ స్వంతవిశ్వాసమును ఉపయోగించి, అభివృద్ధి పొందుము. నీ ఉదయకాలము మరియు సాయంకాల ప్రార్థనలు నీవు క్రమముగా చేయుట ద్వారా ప్రారంభించుము. ఈ విధానమును అనుసరించిన మూడు వారముల తరువాత, విశ్వాసము మరియు అనుదిన వ్యక్తిగత ప్రార్థనను గురించి నీవు నేర్చుకొనిన దానిని తల్లి తండ్రి లేక నాయకురాలితో చర్చించుము. నీ దినచర్య పుస్తకములో విశ్వాసము మరియు ప్రార్థన గురించి నీ భావములను వ్యక్తపరచుము.

_____ 2. హీలమన్ యొక్క యువసైనికుల యొక్క తల్లుల చేత బోధింపబడిన విశ్వాసము యొక్క నీతిసూత్రములను కనుగొనుము. ఆల్మా 56:45–48 మరియు 57:21ను చదువుము. తల్లి యొక్కపాత్రను గురించి "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" (ii) పేజీ చూడుము) ఏమి చెప్పుచున్నదీ తిరిగి పరీక్షించుము. విశ్వాసమును కలిగియుండుటకు మరియు సువార్త సత్యములపై వారి నిర్ణయములు ఆధారపడు లాగున చేయమని పిల్లలకు బోధించుటకు ఒక స్త్రీకి అవసరమైన లక్షణాలను ఒక తల్లి, మామ్మ, లేక నాయకురాలితో చర్చించుము. ఈ నీతిసూత్రములు నేడు నీ జీవితములో నీకెట్లు సహాయపడగలవు మరియు ఒక తల్లిగా సిద్ధపడియుండుటకు నీకెట్లు సహాయపడగలవు? నీ ఆలోచనలను నీ దినచర్య పుస్తకములో వ్రాసియుంచుము.

_____ 3. సువార్త నీతిసూత్రములందు జీవించుటకు విశ్వాసము అవసరము. ప్రార్థన, దశమభాగము,ఉపవాసము, పశ్చాత్తాపము, లేక సబ్బాతు దినమును పరిశుద్ధముగా ఆచరించుట వంటి ఒక నీతిసూత్రమును ఎన్నుకొనుము. ఆ సువార్త నీతిసూత్రమునందు నీవు జీవించుటకు విశ్వాసము నీకు ఏ

విధముగా సహాయపడగలదు అనుదాని గురించి ఒక కుటుంబ గృహ సాయంకాలపు పాఠమును ప్రణాళిక చేయుము మరియు నీ స్వంత ఇంటిలో లేక వేరొక చోట సమర్పించుము. సాధ్యమైన యెడల, అతడు లేక ఆమె విశ్వాసమును బలపరచిన ఒక అనుభవమును పంచుకొనమని ఒక కుటుంబసభ్యుని అడుగుము. నీ స్వంత అనుభవాలను కూడా పంచుము. ఈ అనుభవాలలో ఒక దానిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము మరియు విశ్వాసమును గురించి నీ భావములను వివరించుము.

*మూడు అదనపు విలువ అనుభవాలను పూర్తిచేయుము. క్రింది వాటినుండి నీవు ఎంపిక చేసుకొనవచ్చు లేదా నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు స్వంత వాటిని వ్రాయుట ప్రారంభించే ముందు తప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు వాటిని అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తేదీ వేయవలెను.*

_____ 4. సంస్కారమును గురించి ఎక్కువగా నేర్చుకొనుము. మత్తయి 26:26–28, మార్కు 14: 22–24, మరియు లూకా 22:17–20 లోని చివరి భోజనమును గురించి చదువుము. సంస్కార కీర్తన మరియు ప్రార్థనలు శ్రద్ధగా వినుట ద్వారా సంస్కార సమయమందు లోతుగా ధ్యానించు విధానమును ఏర్పరచుకొనుము. రొట్టెను మరియు నీటిని మనము ఎందుకు తీసుకొనెదమని ఆలోచించుము. ఈ విధానమును అనుసరించిన మూడు వారముల తరువాత, నీవు సంస్కారమును తీసుకొనుచు మరియు నీ బాప్తిస్మపు నిబంధనలను జ్ఞాపకము చేసుకొనుచుండగా నీవు చేయు వాగ్దానములలో కొన్నింటిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 5. యెషయా 53:3–12; యోహాను 3:16–17; రోమా 5; 2 నీఫై 9:6–7, 21–26; ఆల్మా 7:11–13; 34:8–17; మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 19:15–20 చదువుట ద్వారా యేసు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తము గురించి నీ జ్ఞానమును అభివృద్ధి చేసుకొనుము. రక్షకుడు మరియు ఆయన నీ కొరకు చేసిన దాని గురించి నీ భావములను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. నీ భావములను ఒక సాక్ష్యపు సమావేశములో నీవు పంచుకొనవచ్చును.

_____ 6. రక్షణ యొక్క ప్రణాళిక గురించి నీ జ్ఞానమును పెంచుకొనుము. నేర్చుకొనుటకు మూల సాధనములు 2 నీఫై 9:1–28, 11:4–7, మోషే 4:1–4, ప్రకటన 12:7–9, సిద్ధాంతము మరియు నిబంధనలు 76:50–113, 93:33–34, అబ్రాహాము 3:24–27, మరియు 1 కొరింథీయులకు 15:22

లను చేర్చవచ్చును. రక్షణ యొక్క ప్రణాళికను, దానితో పాటు మర్త్యత్వమునకు ముందు ఉనికి, పుట్టుక, మర్త్యజీవితము, మరణము, తీర్పు మరియు తీర్పు తరువాత జీవితములను వర్ణించు ఒక చిత్తరువును గీయము లేక సంపాదించుము. ఈ చిత్తరువును ఉపయోగిస్తూ, రక్షణ యొక్క ప్రణాళికను నీ తరగతికి, నీ కుటుంబమునకు, లేక ఒక స్నేహితురాలికి వివరించుము. ప్రణాళిక యొక్క జ్ఞానము నీ క్రియలను ఏ విధముగా ప్రభావితము చేయునో చర్చించుము.

_____ 7. దశమభాగము చెల్లించవలెనని ప్రభువు మనలను ఆజ్ఞాపించెను. సిద్ధాంతము మరియు నిబంధనలు 119 మరియు మలాకీ 3:8–12 చదువుము. దశమభాగ చట్టమునకు లోబడుట నీ విశ్వాసమునకు ఆధారము కనుక, పూర్తి దశమభాగము చెల్లించుము. మూడు నెలల తరువాత, దశమభాగము చెల్లించుట నీ విశ్వాసము వృద్ధిపొందుటకు ఎట్లు సహాయపడెనను దానిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. నీ జీవితములో నీ విశ్వాసము వలన కలిగిన ఆశీర్వాదములు, పెద్దవి మరియు చిన్నవి రెండింటిని వరుసగా వ్రాయుము.

_____ 8. ______________________________

______________________________

______________________________

______________________________

_____ 9. ______________________________

______________________________

______________________________

______________________________

# విశ్వాస విలువ ప్రాజెక్టు

*ఆరు విశ్వాస విలువ అనుభవములను నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును ఏర్పరుచుకొనుము. ఇది పూర్తి చేయుటకు కనీసము పదిగంటలు తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమైయుండవలెను. అర్థవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును ప్రార్థనాపూర్వకముగా కోరుకొనుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ప్రాజెక్టును ఆమోదించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రాజెక్టునకు కొన్ని సూచనలు.*

- "జీవముతో ఉన్న క్రీస్తు" ను కంఠస్థము చేయుము (ముందు కవరు లోపల చూడుము). నీవు చేయుచున్నప్పుడు, నీ జీవితములో రక్షకుని యొక్క ప్రభావమును ఆలోచించుము.
- విశ్వాసము ఒక విత్తనముగా ఆలోచించి దానిని నాటుటకు నీవు సహాయపడి శ్రద్ధ చూపిన ఒక కూరగాయల తోటను పంటగా కోయుదువు.
- నీ వార్డు లేక బ్రాంచి చేత బోధించబడిన ఒక కుటుంబ చరిత్రను తీసుకొనుము, మరియు విశ్వాసమును ఋజువు చేసిన నీ బంధువుల లేక ఇతరుల యొక్క వృత్తాంతములను సేకరించుము. కుటుంబసభ్యులతో లేక ఇతరులతో మీరు మౌఖిక సంభాషణ జరపవచ్చును మరియు వారి వృత్తాంతములను వ్రాయవచ్చును.
- మోర్మన్ యొక్క గ్రంథమును పూర్తిగా చదువుము మరియు మొరోనై 10:4 లో కనుగొనబడిన సూచనలను అనుసరించుము.
- యేసు క్రీస్తునందు మీ విశ్వాసమును వివరించు మొదటి వృత్తాంతములు, కావ్యములు, లేక పాటలను వ్రాయుము, లేక పూర్తి దృశ్య సంబంధిత కళల ప్రాజెక్టును పూర్తిచేయుము.

నా ప్రాజెక్టు ________________________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:

1. ________________________________

2. ________________________________

3. ________________________________

4. ________________________________

అనుమతి __________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు __________

నా ప్రాజెక్టు యొక్క విలువను లెక్కించుట (నీవెట్లు భావించితివో మరియు విశ్వాసము గురించి నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదీ చేర్చుము):



తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

తారీఖు ______________ వినియోగించిన గంటలు ______________

# దేవ స్వభావము

దేవ స్వభావమునందు పాలివారగునట్లు. . . . పూర్ణ జాగ్రత్త గలవారై,
మీ విశ్వాసమునందు సద్గుణమును, సద్గుణమునందు జ్ఞానమును,
జ్ఞానమునందు ఆశానిగ్రహమును, ఆశానిగ్రహమునందు సహనమును,
సహనమునందు భక్తిని, భక్తియందు సహోదర ప్రేమను,
సహోదర ప్రేమనందు దయను అమర్చుకొనుడి (2 పేతురు 1:4–7).



దేవ లక్షణములను నేను వారసత్వముగా పొందియున్నాను,
వాటిని వృద్ధి చేయుటకు నేను ప్రయత్నించెదను.

# దేవ స్వభావము విలువ అనుభవములు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 1. దేవుని కుమార్తె యొక్క కొన్ని దేవ లక్షణాలు ఏమిటి? "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" (పేజి 2 చూడుము), 2 పేతురు 1, ఆల్మా 7:23–24, మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 121:45 చదువుము. నీ స్వంత పదములలో, నీ పత్రికలో చర్చించబడిన దేవ లక్షణాలను వరుసగా వ్రాయుము. ఈ లక్షణాలలో ప్రతి దానిని నీవు ఏ విధంగా కనుగొని మరియు అభివృద్ధి చేయగలవని ఆలోచించుము. నీ ఆలోచనలను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 2. స్త్రీత్వము కొరకు నీ జ్ఞానమును మరియు గ్రహింపును మెరుగు పరచుకొనుము. సామెతలు 31: 10–31 మరియు సంఘ మాసపత్రికల సమావేశ సంచిక నుండి స్త్రీత్వము పై రెండు ప్రసంగములను చదువుము. ఒక భార్యగా మరియు తల్లిగా ఉండుటను గురించి "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" (పేజి 2 చూడుము) చెప్పుదానిని సమీక్షించుము. తరువాత ఒక తల్లిగా ఉండుట కొరకు ముఖ్యమైనవిగా ఆమె భావించు గుణములను నీ తల్లిని లేక నీవు ప్రశంసించు మరియొక తల్లిని అడుగుము. ఆ గుణములను నీ దినచర్య పుస్తకములో వరుసగా వ్రాయుము. తరువాత వాటిలో ఒక గుణమును ఎంపిక చేసి దానిని అభివృద్ధి చేయుటకు ప్రయత్నించుము. రెండు వారముల తరువాత నీ విజయమును ఒక తల్లికి, తండ్రికి లేక యౌవన స్త్రీల నాయకురాలికి నివేదించుము.

_____ 3. నీ గృహములో సమాధానమును మరియు సంతోషమును మెరుగుపరచుము. రెండు వారములు నీ క్రియల ద్వారా ప్రేమను కనపరచుచూ ఒక కుటుంబ సభ్యునితో నీ సంబంధమును బలపరచుటకు ఒక ప్రత్యేక ప్రయత్నమును చేయుము. విమర్శించుట లేక కఠినముగా మాట్లాడుటను మానివేసి ఆ వ్యక్తిలోని నిజమైన లక్షణములను గమనించుము. ప్రోత్సాహమునిచ్చు మాటలను వ్రాయుచూ, ఈ కుటుంబ సభ్యుని కొరకు ప్రార్థించుము, సహాయకరముగా ఉండు విధానములను కనుగొనుటకు, నీ ప్రేమను మాటల ద్వారా తెలియచేయుము. నీ అనుభవములను ఒక తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలితో పంచుకొనుము.

*మూడు అదనపు విలువ అనుభవములను పూర్తిచేయుము. క్రింది వాటి నుండి నీవు ఎంపికచేయవచ్చు లేక నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు ప్రారంభించుటకు ముందు నీకు నీవు వ్రాయు వాటినితప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 4. సిద్ధాంతము మరియు నిబంధనలు 20:77, 79 నందు గల సంస్కారపు ప్రార్ధనలను కంఠస్తము చేయుము. సంస్కార సమయమునందు, ప్రార్ధనలను శ్రద్ధగా వినుము మరియు యేసు క్రీస్తు యొక్క నామమును నీవు ధరించుటకు గల అర్ధమును గురించి మరియు దీనిని చేయుట నీ క్రియలను మరియు నిర్ణయాలను ఎట్లు ప్రభావితము చేయునో ఆలోచించుము. నీ బాప్తీస్మపు నిబంధనలను పాటించుటకు సాధన చేయుము. ప్రతి దినము ప్రభువైన యేసు క్రీస్తును నీవు జ్ఞాపకము చేసుకొనుటకు సహాయపడు దేనినైనను చేయుట ద్వారా ప్రారంభించుము. రెండు వారముల తరువాత నీ అనుభవమును నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 5. నీ తల్లి తండ్రులకు ఎక్కువ విధేయత కలిగియుండుటకు ప్రయత్నించుము. లూకా 2:40–51 చదువుము. నీ తల్లితండ్రులు నిన్ను చేయమని అడిగిన దానిని గుర్తుచేయనవసరము లేకుండా చేయుటకు ప్రత్యేక ప్రయత్నమును చేసినప్పుడు విధేయత యొక్క మాదిరిని అభివృద్ధిచేయుము. రెండు వారముల తరువాత, ఎక్కువ విధేయతను కలిగియుండుట ఆ విధముగా చేయుచూ కొనసాగించుటకు ఎట్లు నిన్ను ప్రేరేపించినదో నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 6. నీ యొక్క దేవ లక్షణములను అభివృద్ధి చేయుము. మత్తయి 5:9, యోహాను 15:12, గలతీయులకు 5:22–23, కొలొస్సయులకు 3:12–17, 1యోహాను 4:21, మరియు మొరోనై 7:44–48 చదువుము. ఈ లేఖన భాగములలో ఒకదానినుండి నీకు ఇష్టమైన వచనమును కంఠస్తము చేయుము. ఈ లేఖనములన్నింటిలో తెలియచేయబడిన దేవ లక్షణములను గుర్తించుము. ఒక లక్షణమును ఎంపిక చేసి రెండు వారములు నీ దైనందిన జీవితములో దానిని ఒక భాగముగా చేయుటకు ప్రయత్నించుము. నీ పురోగతిని మరియు అనుభవములను దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 7. సమాధానపరచువారు అను పదము యొక్క నిర్వచనమును నేర్చుకొనుము. తరువాత సమాధానపరచువారిని గురించి బోధించు ఐదు లేఖనములను కనుగొని మరియు చదువుము. విమర్శించుట, ఫిర్యాదు చేయుట, ఇతరులతో లేక ఇతరుల గురించి నిర్దయగా మాట్లాడుట మానివేసినప్పుడు, నీ గృహము మరియు పాఠశాలలో సమాధానపరచువారి యొక్క ఒక మాదిరిగా ఉండుము. దీనిని చేయుటకు సహాయము కొరకు పరలోకపు తండ్రిని ప్రతి ఉదయము మరియు సాయంకాలము ప్రార్థించుము. రెండు వారముల తరువాత నీవు అభివృద్ధిపరచుకొనగోరు క్రొత్త అలవాట్లను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 8. ______________________________

______________________________

______________________________

______________________________



_____ 9. ______________________________

______________________________

______________________________

______________________________

# దేవ స్వభావము విలువ ప్రాజెక్టు

*ఆరు దేవ స్వభావపు విలువ అనుభవములను నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును ఏర్పరుచుము. ఇది పూర్తియగుటకు కనీసము పదిగంటలు తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమైయుండవలెను. అర్ధవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును ప్రార్ధనాపూర్వకముగా కోరుకొనుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ప్రాజెక్టును అనుమతించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రాజెక్టునకు కొన్ని సూచనలు:*

- వంటచేయుట, కుట్టుపని, మరమ్మత్తులు చేయుట, లేక ఇంటిని అలంకరించుట వంటివి నీ యొక్క భవిష్యత్తు గృహములో ఉపయోగించగలిగే ఒక నైపుణ్యమును అభివృద్ధి చేయుము. ఆ నైపుణ్యమును ఎవరైన ఒకరికి బోధించుము.
- పొడిగింపబడిన కొంత సమయము వరకు, అవసరములో ఉన్న ఒకరికి అనగా ఒక చిన్న పిల్లల తల్లి, దౌర్బల్యములు గల వ్యక్తి, లేక వృద్ధాప్యముగల వ్యక్తులకు పరిచర్య చేయుము.
- "కుటుంబము: ప్రపంచమునకు ఒక ప్రకటన" (పేజి 2 చూడుము) లో బోధించబడిన స్త్రీల పాత్రలను వరుసగా వ్రాయుము, మరియు ఆ పాత్రలలో ఒక దానిని గురించి
  నీవు ఎక్కువగా నేర్చుకొనుటకు సహాయపడు ఒక ప్రాజెక్టును నెరవేర్చుము.
- నీవు నేర్చుకొనిన ఒక కళ లేక చేతిపనిని ఉపయోగిస్తూ, నీ భవిష్యత్తు గృహము కొరకు ఏదైనా చేయుము.
- నీ బంధువులలో, నీ పాఠశాలలో, లేక నీ సమాజములో ఐక్యతను అధికము చేయు ఒక ప్రాజెక్టును నెరవేర్చుము.

నా ప్రాజెక్టు ______________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:



1. ______________________

2. ______________________

3. ______________________

4. ______________________

అనుమతి ____________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు ____________

నా ప్రాజెక్టు యొక్క విలువను లెక్కించుట (దేవ స్వభావము గురించి నీవెట్లు భావించితివో నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదో చేర్చుము):

తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

తారీఖు ____________ వినియోగించిన గంటలు ____________

# వ్యక్తిగత విలువ

దేవుని దృష్టిలో ఆత్మల యొక్క విలువ గొప్పదని
జ్ఞాపకముంచుకొనుము (సి మరియుని 18:10 చూడుము).





నా స్వంత దైవిక మిషను నందు నేను అనంతమైన విలువను
కలిగియున్నాను, దానిని నెరవేర్చుటకు నేను ప్రయత్నించెదను.

# వ్యక్తిగత విలువ విలువ అనుభవములు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 1. నీవు పరలోకపు తండ్రి యొక్క కుమార్తెవు, ఆయన నిన్ను ఎరుగును మరియు నిన్ను ప్రేమించును. కీర్తన 8:4–6, యిర్మీయా 1:5, యోహాను 13:34, సిద్ధాంతము మరియు నిబంధనలు 18:10, మరియు అబ్రాహాము 3:22–23 చదువుము. పరలోకపు తండ్రి నిన్ను ప్రేమించుచున్నాడని మరియు నిన్ను గురించి ఆలోచన కలిగియున్నాడని ఈ లేఖనములు ఎట్లు నీకు బోధించెనో నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 2. ప్రణాళిక చేయుట మరియు సిద్ధపాటు యొక్క ప్రాముఖ్యతను నేర్చుకొనుము. సిద్ధాంతము మరియు నిబంధనలు 88:119 చదువుము. నీ భవిష్యత్ గృహము, కుటుంబము, మరియు విద్య కొరకు నీ ఆశలు మరియు ఆశయములను నీ జీవితములో నీవు సాధించదలచిన కొన్ని ముఖ్యమైన విషయములతో కలిపి భార్యగా మరియు తల్లిగా అగుటతో పాటు వరుసగా నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. తరువాత నీ లక్ష్యములను సాధించుటకు సహాయపడు ఒక ప్రణాళికను వ్రాసియుంచుము. ఈ ప్రణాళికను ఒక కుటుంబసభ్యునితో, నాయకురాలితో, లేక స్నేహితురాలితో పంచుకొనుము.

_____ 3. సిద్ధాంతము మరియు నిబంధనలు 18:10 మరియు 121:45 చదువుము. ఇతరులను ప్రోత్సహించుటకు మరియు వారు విలువైన వారిగా భావించుటకు నీవు చేయవలసినదంతా చేయుము. రెండు వారములపాటు ప్రతి దినము ఇతరుల యొక్క విలువైన లక్షణములను మరియు గుణములను గమనించుము. వాటిని మాటలతో లేక వ్రాత ద్వారా ఒప్పుకొనుము. వ్యక్తుల యొక్క విలువను గురించి నీవు నేర్చుకొనిన దానిని మరియు ఇతరుల నమ్మకమును ప్రోత్సహించినప్పుడు నీ స్వంత నమ్మకము ఎట్లు పెరిగినదను దాని గురించి నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

*మూడు అదనపు విలువ అనుభవములను పూర్తిచేయుము. ఈ క్రింది వాటి నుండి నీవు ఎంపిక చేయవచ్చు లేక నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు ప్రారంభించుటకు ముందు నీకునీవే వ్రాయు వాటిని తప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 4. పాఠశాలలో, మీ ప్రాంతములో లేక సంఘము వద్ద నృత్యము, ఉపన్యాసము, సంగీతము లేక నాటక ప్రదర్శనలో పాల్గొనుము. నీవు ఈ ఉత్సాహకార్యక్రమములో పాల్గొనుట స్వంత విలువ మరియు ఆత్మస్థైర్యము యొక్క నీ భావములను ఏవిధముగా బలపరచెను? నీ ఆలోచనలను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 5. సాధ్యమైనంత వరకు నీ కుటుంబచరిత్రను గురించి అధిక సమాచారమును నేర్చుకొనుటకు జీవించుచున్న నీ బంధువులను దర్శించుము. తరువాత నీ కుటుంబము యొక్క వంశావళి పటమును పూర్తిచేసి ప్రతి వ్యక్తి కొరకు పూర్తిచేసిన దేవాలయ విధులను వరుసగా వ్రాయుము.

_____ 6. గోత్రజనకుని దీవెనల ప్రాముఖ్యతను గురించి నేర్చుకొనుము. అవి ఎందుకు ఇవ్వబడినవి, వాటిని ఎవరు ఇవ్వగలరు, మరియు దానిని పొందుటకు ఎట్లు సిద్ధపడవలెనో కనుగొనుము. గోత్రజనకుని దీవెన నీ జీవితమును ఎట్లు నడిపించగలదో ఒక తల్లి, తండ్రి లేక సంఘ నాయకునితో చర్చించుము. నీవు నీ దీవెన పొందని యెడల, దానిని పొందుటకు సిద్ధపడుము.

_____ 7. పరలోకపు తండ్రి నీకు ప్రత్యేకమైన వరములను ఇచ్చెను. 1 కొరింథీయులకు 12:4–12; 13; మొరోనై 7:12–13; 10:8–18; మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 46:11–26 చదువుము. ప్రభువు నీకిచ్చిన నిజమైన లక్షణములను వ్రాయమని ఒక కుటుంబసభ్యుడిని, ఒక యౌవన స్త్రీల నాయకురాలిని, మరియు ఒక స్నేహితురాలిని అడుగము. నీ వరములను నీ దినచర్య పుస్తకములో వరుసగా వ్రాసి నీవు ఈ వరములను ఎట్లు అభివృద్ధి చేసి కొనసాగించెదవో మరియు నీ కుటుంబసభ్యులకు ఇతరులకు పరిచర్య చేయుటకు వాటిని ఎట్లు ఉపయోగించెదవో వ్రాయుము.

____ 8. ________________________________________

________________________________________

________________________________________

________________________________________

____ 9. ________________________________________

________________________________________

________________________________________

________________________________________

# వ్యక్తిగత విలువ విలువ ప్రాజెక్టు

*ఆరు వ్యక్తిగత విలువ విలువ అనుభవములను నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును ఏర్పరుచుము. ఇది పూర్తి చేయుటకు కనీసము పదిగంటలు వ్యవధిని తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమైయుండవలెను. అర్థవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును ప్రార్థనా పూర్వకముగా కోరుకొనుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ప్రాజెక్టును అనుమతించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రాజెక్టునకు కొన్ని సూచనలు.*

- దినచర్య పుస్తకములో వ్రాసినవి, చిత్రపటములు, మరియు ముఖ్యమైన కాగితములను ఉపయోగించి మీ వ్యక్తిగత లేక కుటుంబచరిత్రను సంగ్రహించుము.
- విద్యకు సంబంధించిన విషయమును, సంగీతమును, ఒక ఆటను లేక ఒక కళాత్మక ప్రతిభను ఎవరైనా ఒకరికి బోధించుము లేక సూచనలిమ్ము.
- పేదరికములో ఉన్న ఒకరి జీవనస్థితిని మెరుగుపరుచుటకు ఒక ప్రాజెక్టును చేయుము.
- ఒక యౌవనుల గాయక సమూహములో, ఒక నాటకములో, ఒక ప్రతిభ ప్రదర్శనలో, లేక కళా ప్రదర్శనలో పాల్గొనుము లేక నిర్వహించుము.
- ప్రస్తుతము మరియు భవిష్యత్ వృత్తిలో నీకు సహాయపడు మంచి నైపుణ్యమునొకదానిని నేర్చుకొనుము.

నా ప్రాజెక్టు ______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:

1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

3. ______________________________

______________________________

4. ______________________________

______________________________

అనుమతి __________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు __________

నా ప్రణాళిక యొక్క విలువను లెక్కించుట ( స్వంత విలువను గురించి నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదో చేర్చుము):

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________

________________________________



తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

________________________________

తారీఖు ______________ వినియోగించిన గంటలు ______________

# జ్ఞానము

*పఠనము ద్వారా మరియు విశ్వాసముతో కూడా,*
*నేర్చుకొనుటను వెదకుము ( సి మరియు ని 88:118).*



నేర్చుకొనుటకు మరియు అభివృద్ధి చెందుట కొరకు
అవకాశములను వెదకుటను నేను కొనసాగించెదను.

## జ్ఞానము విలువ అనుభవములు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమును నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 1. సామెతలు 1:5; 4:7; 2 నీఫై 28:30; మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 88:78–80; 118; 90:15; 130:18–19; 131:6 చదువుట ద్వారా జ్ఞానము సంపాదించుట యొక్క ప్రాముఖ్యతను గురించి నేర్చుకొనుము. ప్రస్తుత మరియు భవిష్యత్ గృహమునకు మరియు కుటుంబ జీవితమునకు సువార్త సూత్రములు ఎట్లు అన్వయించబడగలవను గ్రహింపును మరియు జ్ఞానమును సంపాదించుట నీకెందుకు అవసరమో ఆలోచించుము. జ్ఞానమును గురించి నీవు నేర్చుకొనిన దానిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము మరియు దానిని ఒక కుటుంబసభ్యునితో లేక యౌవన స్త్రీల నాయకురాలితో చర్చించుము.

_____ 2. నీవు కలిగియున్న తలాంతులను నీవు అభివృద్ధి చేయగోరు ఇతరములను నీ దినచర్య పుస్తకములో వరుసగా వ్రాయుము. మత్తయి 25: 14–30 చదువుము. ఒక క్రొత్త కళను లేక ప్రతిభను నేర్చుకొనుము అది భవిష్యత్తులో నీ స్వంత కుటుంబము లేక గృహముపై శ్రద్ధ చూపుటకు సహాయపడును (ఉదాహరణకు, పియానో వాయించుట, పాడుట, ఆదాయవ్యయ ప్రణాళిక వేయుట, సమయాన్ని సద్వినియోగపరచుట, వంటచేయుట, కుట్టుపని, లేక పిల్లల పట్ల శ్రద్ధ వహించుట). నీవు నేర్చుకొనిన దానిని నీ కుటుంబము, తరగతి, లేక యౌవన స్త్రీల నాయకురాలితో మీరు నేర్చుకొనిన దానిని పంచుకొనుము.

_____ 3. కీర్తనల పుస్తకమునుండి మీకు ప్రియమైన రెండు పాటలను కంఠస్తము చేయుము. కీర్తనలను పాటించుటకు సరియైన నమూనాను నేర్చుకొని తరువాత వాటిని ఒక కుటుంబ సాయంకాలపు కూడిక, ఒక యౌవన స్త్రీల లేక ఇతర సంఘ సమావేశములో, లేక సెమినరీ వద్ద నిర్వహించుము.

*మూడు అదనపు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు ఈ క్రింది వాటి నుండి ఎంపిక చేయవచ్చు లేక నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు ప్రారంభించుటకు ముందు నీకునీవు వ్రాయు వాటిని తప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 4. నీవు బాగుగా అర్థము చేసుకొనుటకు ఇష్టపడు ఒక సువార్త సూత్రమును ఎంపిక చేసుకొనుము (ఉదాహరణకు, విశ్వాసము, పశ్చాత్తాపము, దాతృత్వము, నిత్య కుటుంబములు, లేక బాప్తీస్మపు నిబంధనలు). ఆ సూత్రమునకు సంబంధించిన లేఖనములు మరియు కడవరి-దిన ప్రవక్తల యొక్క మాటలను చదువుము. విషయముపై ఐదు-నిముషాల ప్రసంగము తయారు చేసుకొని ఒక సంస్కారపు సమావేశములో, ఒక యౌవన స్త్రీల సమావేశములో, నీ కుటుంబముతో, లేక నీ తరగతితో ప్రసంగించుము.

_____ 5. నీకు ఆసక్తిగల ఒక పనిని లేక సేవను గురించి నేర్చుకొనుము. ఆ పనిని చేయు ఒకరితో మాట్లాడి ఆ వ్యక్తి యొక్క పని బాధ్యతలను, ఆ పనిని చేయుటకు ఆ వ్యక్తి పొందియున్న విద్య లేక శిక్షణను, మరియు ఈ వ్యక్తి యొక్క పని సమాజమునకు ఏమి చేయునో కనుగొనుము. నీవు కనుగొనిన వాటిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 6. పదమూడవ విశ్వాస ప్రమాణమును కంఠస్తము చేయము మరియు తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలికి దానిని అప్పగించుము. తరువాత ఒక వస్తుప్రదర్శనశాలను లేక ప్రదర్శనమును దర్శించుము లేక నృత్యము,సంగీతము, ఉపన్యాసము, లేక నాటకము గల ప్రదర్శనకు హాజరగుము. ఈ విశ్వాస ప్రమాణమును మార్గదర్శిగా ఉపయోగించి, నీవు చూచిన మరియు వినిన దానిని విలువ కట్టుము. నీ ఆలోచనలను నీ దినచర్య పుస్తకములో వ్రాసి ఆ ఆలోచనలను ఒక తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలితో పంచుకొనుము.

_____ 7. కథను చెప్పు ప్రతిభను అభివృద్ధి చేసి మరియు సాధన చేయుము. నీవు ఎవరి కథనములను ఆనందించితివో వారిని గుర్తించుము. ఈ ప్రతిభను వారితో చర్చించుము; ప్రత్యేక శ్రోతల కొరకు కథను ఎట్లు ఎంపిక చేయవలెను, మరియు నీ స్వరము, ముఖ కవళికలు, మరియు కథను పొడిగించుటకు అభినయములను ఎట్లు ఉపయోగించవలెనో నేర్చుకొనుము. నీ పూర్వీకుల జీవితముల నుండి లేక లేఖనముల నుండి నీవు కథనములను చేర్చవచ్చును. కనీసము రెండు వేర్వేరు కథలను కుటుంబసభ్యులతో, యౌవన స్త్రీలు లేక ప్రాథమిక తరగతులతో, లేక ఇతర యుక్తమైన శ్రోతలతో పంచుకొనుము.

_____ 8. ________________________________________

________________________________________

________________________________________

________________________________________

_____ 9. ________________________________________

________________________________________

________________________________________

________________________________________

# జ్ఞానము విలువ ప్రాజెక్టు

*ఆరు జ్ఞాన విలువ ప్రాజెక్టు అనుభవములను నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును చేయుము. ఇది పూర్తియగుటకు కనీసము పదిగంటలు వ్యవధిని తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమైయుండవలెను. అర్థవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ ఉపదేశము కొరకు ప్రార్థనా పూర్వకముగా కోరుకొనుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ప్రాజెక్టును అనుమతించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రణాళికకు కొన్ని సూచనలు.*

- నీ తల్లి, మామ్మ, లేక నీవు మెచ్చుకొను ఇతర స్త్రీ నుండి ఒక ఇంటిని ఏవిధముగా నిర్మించి, శుభ్రపరచి మరియు కాపాడవలెనో నేర్చుకొనుము.
- కళాశాల లేక వాణిజ్య పాఠశాల ప్రవేశార్హతలు, ఉపకార వేతనములు, సంరక్షణ మరియు ఇతరఖర్చులను గురించి నేర్చుకొనుట ద్వారా ఉపయోగపడు నైపుణ్యమును సంపాదించుటకు మరియు ఉన్నత విద్య కొరకు సిద్ధపడుము. తగిన సమయములో ప్రవేశముకొరకు దరఖాస్తు చేయుము.
- సిద్ధాంతము మరియు నిబంధనలు 89 చదువుము. ఒక క్రమమైన వ్యాయామ కార్యక్రమమును అభివృద్ధి చేయుచు మరియు అమలు చేయుట ద్వారా మరియు మంచి ఆరోగ్యకరమైన ఆహారములో భాగమైన ఆహారమును వండుట నేర్చుకొని, దానిని తినుట ద్వారా నీ ఆరోగ్యమును మెరుగుపరచుకొనుము.
- నీ వార్డు లేక శాఖలో "సువార్త పాఠములు నేర్పుటను" ఉపదేశించుటను పూర్తిచేయుట ద్వారా ఇతరులకు సూచనిలిచ్చుటకు ప్రయత్నించుము.
- నీ తల్లి, మామ్మ, లేక నీ వార్డు లేక శాఖలోని ఒక సహోదరితో పనిచేయుచూ, ఆమె నీకు బోధించు వాటిలో అనగా కాల సద్వినియోగము, వంట చేయుట, ఆదాయవ్యయ ప్రణాళిక, శుభ్రము చేయుటలలో ఏదేని ఒక నైపుణ్యములో ప్రావీణ్యమును కలిగియుండుము.

నా ప్రాజెక్టు ______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:



1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

3. ______________________________

______________________________

4. ______________________________

______________________________

అనుమతి __________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు __________

నా ప్రాజెక్టు యొక్క విలువను లెక్కించుట (నీవెట్లు భావించితివో మరియు విశ్వాసము గురించి నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదీ చేర్చుము):

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________



తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

______________________________

తారీఖు ______________ వినియోగించిన గంటలు ______________

# ఎన్నిక మరియు జవాబుదారిత్వము

*మీరు ఎవని సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; . . . నేనును నా యింటివారును యెహోవాను సేవించెదము (యెహోషువ 24:15).*



చెడు కంటె మంచిని ఎన్నుకొని,
నా నిర్ణయముల కొరకు నేను బాధ్యతను వహించెదను.

## ఎన్నిక మరియు జవాబుదారిత్వము విలువ అనుభవములు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 1. దేవుని యొక్క కుమార్తె తెలివైన నిర్ణయాలను చేయగలదు మరియు సమస్యలను పరిష్కరించగలదు. 1 నీఫై 15:8, 2 నీఫై 32:3, ఆల్మా 34:19–27, ఈథర్ 2–3, మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 9:7–9 చదువుము. మంచి స్నేహితులను ఎన్నుకొనుట, ఇతరులతో దయ కలిగియుండుట, ఉదయమునే లేచుట వంటి వ్యక్తిగత నిర్ణయాలను లేక ఇతర నిర్ణయాలను చేయుటలో సహాయమును పొందుటకు, లేఖన పఠనము మరియు ప్రార్థన యొక్క ఒక క్రమమైన మాదిరిని అనుసరించుము. ఇది నీకేవిధముగా సహాయపడెనో ఒక తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలితో చర్చించుము.

_____ 2. "యౌవనుల బలము కొరకు" కరపత్రమును చదువుము. కరపత్రము క్లుప్తముగా వివరించిన నీతియుక్తమైన ప్రవర్తన యొక్క ప్రతి ప్రమాణమును నీ దినచర్య పుస్తకములో వరుసగా వ్రాయుము మరియు ఆ ప్రమాణములందు జీవించుట ఎందుకు ముఖ్యమైనదో వ్రాయుము. నీవు మెరుగుపరచవలసిన ఒక నీతి ప్రమాణమును ఎన్నిక చేసుకొని ఆ నీతి ప్రమాణములలో జీవించుట సాధన చేయుము. దూరదర్శని, సంగీతము, పుస్తకములు, లేక ఇతర ప్రసార సాధనములలో ఎక్కువ మేలైన వాటిని నీవు ఎన్నిక చేసిన యెడల నీ వినయము, మాటలు, లేక నిజాయితీని నీవు మెరుగుపరచుకొనవచ్చు. మూడు వారముల తరువాత, వాటిని మెరుగుపరచుటలో నీ పురోగతిని నీ కుటుంబము, నీ తరగతి, లేక ఒక యౌవన స్త్రీల నాయకురాలితో పంచుకొనుము.

_____ 3. 2 నీఫై 2 మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 82:2–10 లోని కర్తృత్వమును గురించి చదువుము. కర్తృత్వము యొక్క దీవెనలను మరియు బాధ్యతలను ఒక తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలితో చర్చించుము. ఎంపికలు చేయుట మరియు క్రియల యొక్క పర్యవసానములు మరియు నీ దినచర్య గూర్చి నీవు తెలుసుకొనిన దానిని పుస్తకములో వ్రాయుము.

*మూడు అదనపు విలువ అనుభవములను పూర్తిచేయుము. క్రింది వాటి నుండి నీవు ఎంపికచేయవచ్చు లేక నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు ప్రారంభించుటకు ముందు నీకు నీవు వ్రాయు వాటిని తప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయనిమ్ము.*

_____ 4. యెషయా 1:18; ఆల్మా 26:22; 34:30–35; మొరోనై 8:25–26; మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 19:15–20; 58:42–43 లో పశ్చాత్తాపమును గురించి చదువుము. పశ్చాత్తాపము అనగా నీకేమి అర్థమైనదో నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. పశ్చాత్తాపము యొక్క విధానమును అధ్యయనము చేయుచూ, నడిపించుట కొరకు ప్రార్థించుచూ, నీ జీవితములో పశ్చాత్తాపము యొక్క సూత్రములను అన్వయించుకొనుము.

_____ 5. పరిశుద్ధాత్మను గురించి నేర్చుకొనుము. ఒక తల్లి, తండ్రి, యౌవన స్త్రీల నాయకురాలితో లేక స్నేహితురాలితో యెహెజ్కేలు 36:26–27; యోహాను 14:26; 16:13; గలతీయులకు 5:22–25; 2 నీఫై 32:5; మొరోనై 10:4–5; మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 11:12–14 లను చదివి చర్చించుము. తరువాత నీ దైనందిన జీవితములో మంచి నిర్ణయములను చేయుటకు పరిశుద్ధాత్మ ఏవిధముగా నీకు సహాయపడగలదో నీ దినచర్య పుస్తకములో వ్రాయము. పరిశుద్ధాత్మ యొక్క సహవాసము కొరకు ప్రార్థించి యోగ్యురాలిగా జీవించుము.



_____ 6. యౌవన స్త్రీల సమాచారమును మరియు నీవెవరు, నీవేమి చేయవలెను, మరియు దానిని నీవెందుకు చేయవలెనని అది నీకు బోధించు దానిని చదువుము. నైతికముగా పరిశుద్ధముగా ఉండుటకు మరియు దేవాలయమునందు ప్రవేశించుటకు యోగ్యత కలిగి యుండుటకు ప్రతిదినము వినయము, సహవాసము, మరియు ప్రసార సాధనములకు సంబంధించి నీవు చేయు వాటిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 7. ఎన్నికలు చేయుట మన కొరకు పరలోకపు తండ్రి యొక్క ప్రణాళికలో భాగము. మోషే 4:1–4, 7:32, మరియు 2 నీఫై 9:51 చదువుము. దశమభాగము చెల్లించుటతో పాటు నీ డబ్బును ఖర్చు చేయుట, మరియు పొదుపు చేయుటకు ఆదాయవ్యయ ప్రణాళికను చేయుట ద్వారా డబ్బును తెలివిగా ఉపయోగించు పద్ధతిని ఏర్పరుచుకొనుము. కనీసము మూడు నెలలు నీ జమా ఖర్చుల పట్టిక ప్రకారము డబ్బును ఖర్చుచేయుము. నీకు అవసరము లేనప్పటికిని కొనవలెనని కోరువాటి కంటె ముందుగా నీ యొక్క అతి ముఖ్యమైన అవసరములను తీర్చు వాటి కొరకు ప్రాధాన్యాలను ఏర్పరచుము.

_____ 8. ______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

_____ 9. ______________________________________________

______________________________________________

______________________________________________

______________________________________________

# ఎన్నిక మరియు జవాబుదారి విలువ ప్రాజెక్టు

*ఆరు ఎన్నిక మరియు జవాబుదారిత్వము విలువ ప్రాజెక్టు అనుభవములను నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును తయారు చేయుము. ఇది పూర్తి చేయుటకు కనీసము పదిగంటలు వ్యవధిని తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమైయుండవలెను. అర్ధవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును ప్రార్థనాపూర్వకముగా కోరుకొనుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ప్రాజెక్టును అనుమతించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రణాళికకు కొన్ని సూచనలు.*

- "యౌవనుల బలము కొరకు" ను నీవు మార్గదర్శిగా ఉపయోగించుచూ, నీ నాయకుల ఆజ్ఞ ప్రకారము నీకు మరియు మిగిలిన యౌవనులకు ప్రభువు యొక్క ప్రమాణములందు జీవించుటకు సహాయపడుట కొరకు చర్చించు ఒక గుంపులో, అందాల ప్రదర్శనలో, లేక ఇతర కార్యక్రమములలోలో పాల్గొనుము లేక ఏర్పాటు చేయుము.
- నీ నాయకుల ఆజ్ఞ ప్రకారము , ఒక యౌవనుల నృత్యము లేక సరియైన నృత్య సూచన లక్షణాలు మరియు ఆత్మీయముగాను నైతికముగాను అభివృద్ధి పరచే సంగీతము, వెలుగు మరియు వాతావరణము గల ఇతర ఉత్సాహకార్యక్రమమును ప్రణాళిక చేయుటకు మరియు నడిపించుటకు సహాయపడుము.
- దూరదర్శనము, సంగీతము, కంప్యూటరు, ఇంటర్నెట్, మరియు ఇంటిలోని ఇతర ప్రసార సాధనములను సక్రమముగా ఉపయోగించుటకు ప్రోత్సహించు ఒక కార్యక్రమమును ఏర్పాటు చేసి అమలు చేయుము. నీ ఆలోచనను ఇతరులతో పంచుకొనుము.
- నీ బట్టల బీరువాను నిరాడంబరమైన దుస్తుల ప్రమాణములకు తగినట్లు చేసుకొని, దుస్తులను సరిచేయుట మరియు బాగుచేసి కుట్టుట వంటి సాంకేతిక విద్యలను నేర్చుకొనుము.
- శుభము చేయు లేక నిర్వహించు ఒక ప్రాజెక్టును పూర్తిచేయుట ద్వారా నీ ఇంటిలో ఎక్కువ పద్ధతిగా ఉండుటను నేర్చుకొనుము.

నా ప్రాజెక్టు ____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

____________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:

1. ____________________

____________________

2. ____________________

____________________

3. ____________________

____________________

4. ____________________

____________________

అనుమతి __________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు __________

నా ప్రాజెక్టు విలువను లెక్కించుట (ఎన్నిక మరియు జవాబుదారిత్వమును గురించి నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదో చేర్చుము):

తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

తారీఖు ________________ వినియోగించిన గంటలు ________________

# మంచి కార్యములు

కాబట్టి, మీ మంచి కార్యములను చూచి పరలోకమందున్న తండ్రిని వారు మహిమపరచునట్లు ఈ జనుల యెదుట మీ వెలుగును అట్లు ప్రకాశించనియ్యుడి (3 నీఫై 12:16).



నేను ఇతరులకు సహాయపడుచూ నీతియుక్తమైన పరిచర్య ద్వారా దేవుని రాజ్యమును నిర్మించెదను.

# మంచి కార్యముల విలువ అనుభవములు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 1. పరిచర్య ఎందుచేత సువార్త యొక్క ప్రధాన సూత్రమో నేర్చుకొనుము. మత్తయి 5:13–16; 25:34–40; గలతీయులకు 6:9–10; యాకోబు 1:22–27; మోషైయ 2:17;4:26; మరియు 3 నీఫై 13:1–4 లను చదువుము. తరచుగా ఇతరులు చేసిన పరిచర్యను నీవు గుర్తించకపోవచ్చు, అవి భోజనములను తయారు చేయుట, చదువుట లేక చిన్నపిల్లలు చెప్పినది వినుట, దుస్తులను బాగుచేయుట, లేక ఒక సహోదరునికి లేక సహోదరికి సహాయపడుట వంటివి. నీ కుటుంబసభ్యులు మరియు ఇతరులు చేసిన గుర్తించబడని సేవలను రెండు వారములు వరకు నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. కొంత అర్ధవంతమైన విధానములో వారి సేవను సమ్మతించుము.

_____ 2. పరిచర్య కుటుంబ జీవితము యొక్క ఆవశ్యకమైన సూత్రము. నీ కుటుంబము యొక్క భోజన పదార్ధముల జాబితాను తయారు చేయుటకు సహాయపడుము, ఆహారమును సంపాదించుము మరియు రెండు వారములపాటు భోజనములో కొంత భాగమును సిద్ధపరచుము. ఆ సమయమందు నీ కుటుంబము సమకూడుకొని భోజనసమయములను పంచుకొనుటకు సహాయపడుము. నీవు నేర్చుకొనిన దానిని నీ తరగతికి నివేదించుము.

_____ 3. మోషైయ 18:7–10 చదివి నీవు ఇతరులను ఓదార్చగల లేక వారి భారములు భరించుటకు సహాయపడగల మూడు విధానములను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. నీ జాబితాలో ఉన్నవాటిని నెరవేర్చి ఒక కుటుంబసభ్యునికి లేక యౌవన స్త్రీల నాయకురాలికి అనుభవమును గురించి మరియు నీ స్వభావము మరియు గ్రహింపు ఎట్లు మారెనో చెప్పుము.

*మూడు అదనపు విలువ అనుభవములను పూర్తిచేయుము. క్రింది వాటి నుండి నీవు ఎంపికచేయవచ్చు లేక నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు ప్రారంభించుటకు ముందు నీకు నీవు వ్రాయు వాటిని తప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 4. కుటుంబ గృహ సాయంకాలములో లేక మరియొక కూడికలో ఒక సువార్త విషయమును గురించి బోధించుము. చిత్రములు, సంగీతము, ఉదాహరణలు లేక నిదర్శనములు మీ పాఠములో ఉపయోగించుము. మూలధారముగా "బోధన గొప్ప పిలుపు కాదు" చేతి పుస్తకమును మూలాధారముగా ఉపయోగించుము. ఈ చేతి పుస్తకము మీ సమావేశ గృహ గ్రంధాలయములో లేక సంఘ పంపిణీ కేంద్రముల ద్వారా లభ్యమగును.

_____ 5. సిద్ధాంతము మరియు నిబంధనలు 58:26–28ను చదువుము. ఒక యౌవనస్తురాలిగా, అదేవిధముగా ఒక భార్యగా మరియు తల్లిగా నీ యొక్క కుటుంబములో ఈ లేఖనమును అన్వయించగల విధానములను ఆలోచించుము. నీవు సహాయపడగల ఒక కుటుంబసభ్యుని ఎంపిక చేసుకొనుట ద్వారా నీ జీవితములో పరిచర్య చేయు మాదిరిని అభివృద్ధి చేయుము. కనీసము ఒక నెల వరకు ఆ కుటుంబసభ్యునికి పరిచర్య చేయుము. ఆ అనుభవమును గురించి నీ భావములను క్రియలను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 6. నీ కుటుంబమునకు చెందని వారికి పరిచర్యను చేయుటకు కనీసము మూడు గంటలను వినియోగించుము. పరిచర్య చేయుట కొరకు నీ వార్డు లేక బ్రాంచి ఉపశమన సమాజ అధ్యక్షురాలిని లేక సమాజ నాయకునిని సూచనలిమ్మని అడుగుము. ఉదాహరణకు, తల్లి తండ్రులు దేవాలయమునకు హాజరైనప్పుడు పిల్లలను నీవు చూసుకొనవచ్చును; ఒక చిన్న పిల్లల తరగతి కొరకు బొమ్మలను లేక ఆటలను సేకరించుము, తయారు చేయుము లేక బాగుచేయుము; సమావేశగృహమును శుభ్రపరచు పనిని అంగీకరించుము; జబ్బుతో ఇంటి నుండి బయటకు వెళ్లలేని వ్యక్తికి లేక అవసరతలో ఉన్న ఇతరుల కొరకు ఒక కార్యమును చేయుము లేక చదువుము. నీవు పరిచర్య చేసిన వ్యక్తి స్పందనలను మరియు భవిష్యత్తులో పరిచర్య చేయు అవకాశముల కొరకు సాధ్యమైన లక్ష్యములను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 7. ఒక మిషనరీ అనుభవము కొరకు ప్రార్థించుము. మత్తయి 24:14; 28:19; మరియు సిద్ధాంతము మరియు నిబంధనలు 88:81 చదువుము. సంఘసభ్యులు కాని ఒక స్నేహితురాలిని లేక తక్కువ ఉత్సాహము గల ఒక సభ్యురాలిని సంఘ సమావేశమునకు లేక ఉత్సాహకార్య క్రమమునకు మీతో పాటు వచ్చుటకు ఆహ్వానించుము. నీ స్నేహితురాలిని ఇతరులకు పరిచయము చేసి, మరియు అతడు లేక ఆమె ఉత్సాహకార్యములో పాల్గొనునట్లు చేయుము. సువార్త యొక్క నీ సాక్ష్యమును పంచి అతడు లేక ఆమెను తిరిగి రమ్మని ఆహ్వానించుము.

_____ 8. ______________________________

______________________________

______________________________

______________________________

_____ 9. ______________________________

______________________________

______________________________

______________________________

# మంచి కార్యముల విలువ ప్రాజెక్టు

*ఆరు మంచి కార్యముల విలువ అనుభవములను నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును తయారు చేయుము. ఇది పూర్తిచేయుటకు కనీసము పదిగంటలు వ్యవధిని తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమై యుండవలెను. అర్థవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ యొక్క నడిపింపును ప్రార్థనాపూర్వకముగా కోరుకొనుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ప్రాజెక్టును అనుమతించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రాజెక్టునకు కొన్ని సూచనలు.*

- మీ ప్రాంతమును అందముగా లేక శుభముగా చేయు ప్రాజెక్టు ఒకదానిని ప్రణాళిక చేయుటకు సహాయపడి దానిలో పాల్గొనుము.
- భోజన పదార్థముల తయారీ విధానములను సేకరించుట, ఆహారము కొరకు సరకులను కొనుట, మరియు నీ కుటుంబము కొరకు భోజనములు సిద్ధపరచుట ద్వారా ఒక గృహస్తురాలిగా ఉండుటకు సిద్ధపడుము.
- సంఘసభ్యులు కాకుండా మరణించిన కొందరు బంధువుల పేర్లను సమకూర్చుటకు ఒక కుటుంబసభ్యునితో కలిసి పనిచేయుము. వారు పుట్టిన మరియు మరణించిన తేదీలను తెలుసుకొని వారి పేర్లను దేవాలయమునకు అప్పగించుము. ఒక దేవాలయమును పర్యటించుటకు ప్రణాళిక చేసి, వారి బంధువుల కొరకు బాప్తిస్మములు చేయుటకు సహాయపడుము.
- అత్యవసర పరిస్థితులలో ఉపయోగించుటకు, అనగా ప్రథమచికిత్స, తిరిగి బ్రతికించుట, లేక ప్రాణాన్ని-రక్షించు నైపుణ్యములు వంటి ఒక నైపుణ్యము కొరకు శిక్షణపొందుము.
- ఇతరులకు పరిచర్య చేయుము. సమాజములో స్వచ్ఛందసేవకులుగా పనిచేయుము, మానవకోటి అవసరతలను తీర్చు వస్తువులను సేకరించుము, బిడ్డకు సహాయపడుటకు లేక వృద్ధులకు సేవ చేయుటకు, లేక పాఠశాలలో లేక నీ సమాజములో బోధించుటకు తగినంత సమయమును వెచ్చించుము.

నా ప్రాజెక్టు ______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:



1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

3. ______________________________

______________________________

4. ______________________________

______________________________

అనుమతి __________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు __________

నా ప్రాజెక్టు యొక్క విలువను లెక్కించుట (మంచి కార్యముల గురించి నీ వెట్లు భావించితివో నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదో చేర్చుము):

తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

తారీఖు ______________ వినియోగించిన గంటలు ______________

# న్యాయబుద్ధి

మరణమగు వరకు నేనెంతమాత్రమును
యధార్థతను విడువను (యోబు 27:5).



మంచి చెడుల యొక్క నా జ్ఞానమునకు
అనుగుణముగా నా క్రియలను చేయుటకు
నేను నైతికధైర్యము కలిగియుందును.

# న్యాయబుద్ధి విలువ అనుభవములు

*క్రింది మూడు విలువ అనుభవములను పూర్తిచేయుము. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*

_____ 1. మొరోనై 10:30–33 చదువుము మరియు "సమస్త భక్తిహీనతనుండి మిమ్ములను నిరాకరించుకొనుడి", దీనికి గల అర్ధమును గురించి ఆలోచించుము. "యౌవనుల బలము కొరకు ప్రమాణములు" ఈ పుస్తకములోని పేజీలు 2–4 చదువుము. ప్రభువు యొక్క ప్రమాణములు లోకము యొక్క ప్రమాణముల కంటె ఏ విధముగా భిన్నముగా ఉన్నవో ఆలోచించుము. క్రియలు, దుస్తులు, భాష, సినిమాలు, దూరదర్శనము, ఇంటర్నెట్, సంగీతము, మరియు సంభాషణ కొరకు నీ వ్యక్తిగత ప్రమాణములను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. దేవాలయమునకు హాజరగుటకు యోగ్యత కలిగి మరియు నైతికముగా పవిత్రముగా నిలిచి యుండుటకు నీ ప్రణాళికను కూడా వ్రాయుము. కనీసము ఒక నెల వరకు నీ ప్రమాణములను పాటించిన తరువాత, నీ ఆలోచనలను మరియు లక్ష్యములను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము మరియు నీ అంగీకారమును కొనసాగించుము.

_____ 2. నీ స్వంత ప్రవర్తన ఒకదానిని మార్చుకొనుటకు నీవు ఎంపిక చేసికొని నీ జీవితములో స్వంత న్యాయబుద్ధి యొక్క మాదిరిని అభివృద్ధి చేయుము. ఇతరులకు అపకీర్తిని కలిగించు మాటలను చెప్పటను మానివేయుట; యుక్తము కాని హాస్యములు, ఒట్టు పెట్టుకొనుట మరియు దూషణలను మానివేయుట, మరియు పరిశుద్ధమైన విషయములను గురించి వ్యర్ధముగా మాట్లాడుటను మానివేయుట; పూర్తిగా యధార్ధముగానుండుట; నైతికముగా పవిత్రముగా నుండుట; మరియు నిజాయితీ, నమ్మదగిన దానిగా, నీ పాఠశాల పనిలో మరియు ఇతర ఉత్సాహకార్యక్రమములలో విశ్వసనీయురాలిగా ఉండుట వంటివాటిని ఇందులో చేర్చవచ్చును. న్యాయబుద్ధితో జీవించుటకు సహాయపడు పరిశుద్ధాత్మ కొరకు ప్రతి దినము ప్రార్ధించుము. నీవు ఈ అలవాటును ఏర్పరచుకొనిన తరువాత, నీ భావములను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. నీ అనుభవమును ఒక తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలితో పంచుకొనుము.

_____ 3. న్యాయబుద్ధితో జీవించిన అనేక వ్యక్తుల యొక్క జీవితాలను లేఖనములలో చదువుము. ఆదికాండము 39, ఎస్తేరు గ్రంథము, దానియేలు 3 మరియు 6, అపోస్తులుల కార్యములు 26,సిద్ధాంతము మరియు నిబంధనలు 124:15, మరియు జోసఫ్ స్మిత్–చరిత్ర 1:21–25 లను చదువుము. ఈ జనులు న్యాయబుద్ధిని ఋజువు చేసిన విధానములను నీ దినచర్య పుస్తకములో గుర్తించుము. న్యాయబుద్ధిని కనపరచుటకు నీకెప్పుడు ధైర్యము కలిగెను, ప్రత్యేకించి అది అంత ప్రాముఖ్యముకానప్పటికిని ఆ సమయమును ఆలోచించుము. దానిని గురించి నీ అనుభవమును మరియు భావములను ఒక సాక్ష్యపు సమావేశములో లేక పాఠమునందు లేక ఒక తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలితో పంచుకొనుము.

*మూడు అదనపు విలువ అనుభవములను పూర్తిచేయుము. క్రింది వాటి నుండి నీవు ఎంపికచేయవచ్చు లేక నీ స్వంత వాటిని వ్రాయవచ్చు. నీవు ప్రారంభించుటకు ముందు నీకు నీవు వ్రాయు వాటిని తప్పనిసరిగా నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు అనుమతించవలెను. నీవు పూర్తి చేసిన తరువాత ప్రతి అనుభవమునకు నీ తల్లి, తండ్రి లేక నాయకురాలు సంతకము చేసి మరియు తారీఖును వ్రాయవలెను.*



_____ 4. న్యాయబుద్ధికి అర్ధమును తెలుసుకొనుము. నీ తల్లి, మామ్మ, లేక నీవు గౌరవించు మరియొక స్త్రీతో, ఈ మాటకు ఆమె గ్రహింపును మరియు అన్వయమును గురించి మౌఖిక సంభాషణ జరుపుము. మంచి చెడుల యొక్క నీ జ్ఞానమునకు అనుగుణముగా నీ క్రియలను నీవు చేయగల విధానములను వరుసగా వ్రాయుము, మరియు న్యాయబుద్ధిని కలిగి యుండుట వలన నీకు ఏమి బోధపడినదీ నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 5. సాక్షిగా నిలబడుట గురించి నేర్చుకొనుము. మోషైయ 18:9 చదువుము. తరువాత వ్యక్తిగతముగా నీవు ఏ విధముగా "అన్ని సమయములలో మరియు అన్ని విషయములలో మరియు అన్ని స్థలములలో దేవునికి సాక్షిగా నిలచెదవో" నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. నీవు ఒక మంచి మాదిరిగా ఉండగలుగుటకు నీవు మెరుగుపరచుకొనవలసిన వ్యకిగత ప్రవర్తన ఒకదానిని ఎంపిక చేయుము. రెండు వారముల వరకు నీ క్రొత్త ప్రవర్తనను నీవు సాధన చేసినప్పుడు నీ జీవితములో న్యాయబుద్ధిని అభివృద్ధి చేయుము. నీ యొక్క పురోగతిని నీ దినచర్య పుస్తకములో వ్రాయుము.

_____ 6. న్యాయబుద్ధిని సాధన చేయుటకు గల ఒక అవకాశము, ఉపవాస చట్టమునందు జీవించుట. నియమింపబడిన ఒక ఉపవాస ఆదివారము, వరుసగా రెండు పూటలు నీటిని మరియు ఆహారమును తీసుకొనకుండా నీ కుటుంబము యొక్క ఉపవాస అర్పణలకు దానినివ్వవలెను. నీవు ఉపవాసము చేయునప్పుడు ఒక ప్రత్యేక ఉద్దేశ్యమును మనస్సులో నుంచుకొనుము. రోగియైన నీ స్నేహితుని కొరకు, ఒక చెడు అలవాటును జయించుటకు, నీ కొరకు లేక మరియొకరికి ఒక ప్రత్యేక దీవెన పొందుటకు, లేక కృతజ్ఞతలను తెలుపుటకు నీవు ఉపవాసముండవచ్చు. నీ యొక్క ఉపవాసమును ప్రార్ధనతో ప్రారంభించి మరియు ప్రార్థనతో ముగించుము.

_____ 7. కుటుంబమును బలహీనము చేయు వివాదాంశములు, ఆచారములు, మరియు సమస్యలను వరుసగా వ్రాయుము. ఈ పుస్తకము యొక్క 1వ పేజీ లో ఉన్న ప్రథమ అధ్యక్ష్యత్వ సందేశమును చదువుము, మరియు లియహోనాలో ముద్రించబడిన నేటి ప్రవక్త ఉపదేశమును పరిశోధించుము. గృహమును మరియు కుటుంబమును బలపరచుటకు నీ ప్రణాళికను నీ దినచర్య పుస్తకములో వ్రాయుము. నీ ప్రణాళికను నీ నాయకులు లేక తల్లితండ్రులతో పంచుకొనుము.

_____ 8. ____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

_____ 9. ____________________________________________

____________________________________________

____________________________________________

____________________________________________

# న్యాయబుద్ధి విలువ ప్రాజెక్టు

*ఆరు న్యాయబుద్ధి విలువ అనుభవములు నీవు పూర్తి చేసిన తరువాత, నీవు నేర్చుకొనిన దానిని సాధన చేయుటకు నీకు సహాయపడు ఒక ప్రాజెక్టును తయారు చేయవలెను. ఇది పూర్తి చేయుటకు కనీసము పదిగంటలు వ్యవధిని తీసుకొను ముఖ్యమైన ప్రయత్నమైయుండవలెను. అర్ధవంతమైన ప్రాజెక్టును ఎంపిక చేయుటకు పరిశుద్ధాత్మ యొక్క సహాయమును ప్రార్ధనాపూర్వకముగా కోరుము.*

*నీవు ప్రారంభించకముందు నీ తల్లి, తండ్రి లేక యౌవన స్త్రీల నాయకురాలు ఆ ప్రాజెక్టును అనుమతించవలెను. నీవు పూర్తిచేసిన తరువాత విలువను నిర్ణయించి వ్రాయుము. క్రిందివి విలువ ప్రాజెక్టునకు కొన్ని సూచనలు.*

- ఒక జట్టులో లేక సంస్థలో సభ్యునిగా లేక నీ యొక్క పాఠశాల లేక సమాజములో న్యాయకత్వ స్థానములో నీవు ఒక సభ్యునిగా పాల్గొనినప్పుడు ఇతరులతో నీ అంగీకారమును గుర్తించి పాటించుము.
- కుటుంబసభ్యులు వారి జీవితములలో యధార్ధత యొక్క గుణమును తెలియ చేసిన విధానముల యొక్క మాదిరిలను వ్రాయుము.
- 1 తిమోతి 4:12 ను మీ మార్గదర్శిగా ఉపయోగించుచూ, “విశ్వాసులకు మాదిరిగా నుండుటను” నీవు సాధన చేయుటకు సహాయపడు ఉత్సాహకార్యక్రమమును ఏర్పాటు చేసి జరిపించుము.
- జీవించుచున్న ప్రవక్తల యొక్క మాటలలో మరియు “యౌవనుల బలము కొరకు” చిన్న పుస్తకములో వివరించబడినట్లుగా సామాన్య ప్రమాణములతో గల దుస్తులను తయారు చేసి మరియు ధరించుట ద్వారా దేవాలయ నిబంధనలు చేయుటకు సిద్ధపడుము.
- ఉన్నత అధికారులచే ఇవ్వబడిన ప్రసంగాలలోని, నైతిక పరిశుద్ధత, మరియు పవిత్రత యొక్క అంశాలను పరిశోధించి ఈ సూత్రములు నీ సంతోషమునకు మరియు దేవాలయ సిద్ధపాటుకు ఎందుకు అవసరమో నేర్చుకొనుము. దేవాలయములో ప్రవేశించుటకు యోగ్యులుగాను మరియు నైతికముగా పవిత్రముగా నుండుటకు నీ యొక్క అంగీకారమును ప్రతిదినము నీకు జ్ఞాపకము చేయు వస్తువును (ఒక చిత్రము, లేక వ్యాఖ్యానముల పుస్తకము, లేక చేతితో కుట్టబడినది వంటివి) తయారు చేయుము.

నా ప్రాజెక్టు ______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

______________________________

నా ప్రాజెక్టును చేయుటకు నా ప్రణాళిక:

1. ______________________________

______________________________

2. ______________________________

______________________________

3. ______________________________

______________________________

4. ______________________________

______________________________

అనుమతి __________ పూర్తి చేయుటకు అంచనా వేయబడిన తారీఖు __________

నా ప్రాజెక్టు యొక్క విలువను లెక్కించుట (నీ వెట్లు భావించితివో యధార్థతను గురించి నీ జ్ఞానము ఏ విధముగా వృద్ధి చెందినదో చేర్చుము):

తల్లి, తండ్రి లేక నాయకురాలి సంతకము

తారీఖు ______________ వినియోగించిన గంటలు ______________

# నా సాక్ష్యము

యౌవన స్త్రీత్వపు గుర్తింపును పొందుటకు,
రక్షకుడైన యేసు క్రీస్తు మరియు ఆయన సంఘము గురించి
నీ సాక్ష్యమును వ్రాయుటకు నీవిప్పుడు సిద్ధముగా ఉన్నావు.

# యౌవన స్త్రీత్వపు గుర్తింపు

స్వంత అభివృద్ధి కార్యక్రమమును నీవు పూర్తిచేసినప్పుడు, యౌవన స్త్రీత్వపు గుర్తింపును పొందుటకు నీవు అర్హత కలిగియుందువు. పురస్కారమును పొందుటకు:

- యౌవనుల బలము కొరకు లోని ప్రమాణములను జీవించుము. నీ బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుడు మౌఖిక సంభాషణలో దీనిని దృఢపరచును.
- ఆరు విలువ అనుభవములు మరియు ఏడు విలువలలో ప్రతి దాని కొరకు ఒక విలువ ప్రాజెక్టును పూర్తిచేయుము.
- ఒక స్వంత దినచర్య పుస్తకమునుంచుము.
- రక్షకుడైన యేసు క్రీస్తు గురించి నీ సాక్ష్యమును వ్రాయుము.

నీ యోగ్యత కొరకు మరియు స్వంత అభివృద్ధికి అవసరమైన వాటన్నిటిని పూర్తిచేయుట కొరకు ఈ పురస్కారము నిన్ను గుర్తించును. పురస్కార గ్రహీతగా, నీ జీవితములో నీవు అభివృద్ధి యొక్క మాదిరిని ఏర్పరిచినట్లు నీవు చూపెదదవు. పరిశుద్ధ దేవాలయ నిబంధనలుచేసి మరియు పాటించుటకు నీవు సిద్ధపడియున్నావు. ఆజ్ఞలను పాటించుటకు, ఇతరులకు పరిచర్య చేయుటకు, మరియు నీ బహుమానములను మరియు తలాంతులను అభివృద్ధి చేయుటకు మరియు పంచుకొనుటకు అంగీకరించి యున్నావు. గృహము మరియు కుటుంబమును బలపరచుటకు నీవు ప్రయత్నించెదవు.

సంస్కార సమావేశము నందు యౌవన స్త్రీత్వపు గుర్తింపు ఇవ్వబడవలెను. నీవు పురస్కారమును పొందిన తరువాత, "యౌవనుల బలము కొరకు" లోని ప్రమాణములను నీవు విశ్వాసముగా జీవించుటను కొనసాగించవలెను. ఉపశమన సమాజమునందు నీవు ప్రవేశించినప్పుడు నీవు నేర్చుకొనినది అన్వయించుకొనుచూ పరలోకపు తండ్రితో పరిశుద్ధ దేవాలయ నిబంధనలను చేయుటకు సిద్ధపడుము. నీవు దీనిని చేసినప్పుడు సంతోషమును మరియు ఆనందమును పొందెదవు.

# అభివృద్ధిని కొనసాగించుట

స్వంత అభివృద్ధి కార్యక్రమమును నీవు పూర్తిచేసినప్పుడు, ఉపశమన సమాజమునందు నీవు ప్రవేశించక ముందు, స్వంత అభివృద్ధిపై ఇంకను పనిచేయుచున్న ఇతర యౌవన స్త్రీలకు నీవు సహాయపడవలెను. వార్డు లేక బ్రాంచి యౌవన స్త్రీల అధ్యక్షురాలు యొక్క వుత్తరువు క్రింద ఒకరు లేక ఎక్కువ మంది యౌవన స్త్రీలకు వారి స్వంత అభివృద్ధికి స్వయముగా సహాయపడుటకు నీవు నియమించబడవచ్చును. అన్ని ప్రాజెక్టులు మరియు అనుభవములు ఇప్పటికిని నాయకులు లేక తల్లితండ్రుల చేత సంతకము చేయబడవలెను.

అదనపు విలువ అనుభవములు మరియు ప్రాజెక్టులను పూర్తి చేయుట, మోర్మన్ యొక్క గ్రంథమును చదువుట, నీ వ్యక్తిగత చరిత్రను సంగ్రహించుట, సెమినరీకి హాజరగుట మరియు సెమినరీకి అవసరమైన వాటిని పూర్తిచేయుట, మరియు ఇతర యౌవన స్త్రీలకు వారి స్వంత అభివృద్ధికి తోడ్పడుట ద్వారా నీ అభివృద్ధిని నీవు కొనసాగించవచ్చు.

నీవు మరియొక యౌవనస్తురాలికి సహాయపడినప్పుడు నీవు:

- తగిన విలువ అనుభవములు మరియు ప్రాజెక్టులను ఎంపిక చేయుటలో తన తల్లితండ్రులతో పనిచేయుటకు ఆమెను ప్రోత్సహించుము.
- లక్ష్యములను ఏర్పరచుకొనుటకు మరియు విలువ అనుభవములను మరియు ప్రాజెక్టులను పూర్తిచేయుటకు ఆమెకు సహాయపడుము.
- విలువ అనుభవములు మరియు ప్రాజెక్టుల యొక్క నివేదికలను ఉంచుటకు ఆమెకు సహాయపడుము.
- విలువ అనుభవములు మరియు ప్రాజెక్టులను బోధించు సువార్త సూత్రములను ఆమె గ్రహించుటకు సహాయపడుము.
- విలువ అనుభవములు మరియు ప్రాజెక్టులు ఆమె తన కుటుంబముతో పంచుకొనుటకు ఆమెను ప్రోత్సహించుము.
- దేవుని యొక్క నీతిగల కుమార్తెకు మాదిరిగానుండుము.
- ఆమె స్నేహితురాలిగా నుండుము.

# విషయ సూచిక

జవాబుదారిత్వము, 41, 42, 49, 55
ప్రాయశ్చిత్తము, 14, 21
బాప్తీస్మము, 14, 35, 51
మోర్మన్ యొక్క గ్రంథము, 16, 64
ఆదాయవ్యయ ప్రణాళిక చేయుట, 34, 42
దాతృత్వము, 20, 21, 23, 30, 35, 48
శిశు సంరక్షణ, 34, 49, 51
శుభ్రపరచుట, 44
సమాజము, 23, 28, 49, 51, 58
వంటచేయుట, 34, 48, 51
నిబంధనలు, 14, 21, 58
చేతిపనులు, 23
సాంప్రదాయక కళలు, 16, 28, 30, 34, 35
నృత్యము, 28, 35, 44
దేవుని యొక్క కుమార్తెలు, 20, 27, 41
నాటకము, 28, 35
విద్య, 27, 30, 34, 35, 37
కుటుంబ చరిత్ర, 16, 28, 30, 35, 51, 58
కుటుంబ గృహ సాయంకాలము, 13, 14, 34, 49
కుటంబముపై ప్రకటన, 13, 20, 23
కుటుంబ సంబంధములు, 20, 21, 23, 27, 28, 37, 48, 49, 57, 58
ఉపవాసము, 13, 56
స్త్రీ గుణము, 20
యౌవనుల బలము కొరకు, 41, 44, 58
స్నేహము, 41, 49
తోట పని, 16
కృతజ్ఞత, 14, 15, 48
ఆరోగ్యము, 37, 51
పరిశుద్ధాత్మ, 42, 55
ఇంటిలో చేయునవి, 20, 23, 34, 37, 44, 48, 51
కీర్తనలు, 34
యేసు క్రీస్తు, 14, 16, 21
నాయకత్వము, 37, 44, 49, 51, 58
ప్రసార సాధనములు, 42, 44
మిషనరీ కార్యము, 49, 58
వినయము, 41, 42, 44, 58
డబ్బు నిర్వహణ, 34, 42
నీతి, 41, 42, 44, 55, 58
మాతృత్వము, 13, 20, 23, 27, 34, 37, 49
సంగీతము, 16, 28, 30, 34, 35, 44
విధేయత, 13, 15, 21, 41, 42, 44
నిర్వహణా నైపుణ్యములు, 37, 44, 58
గోత్రజనకుని దీవెనలు, 28

సమాధానకర్త, 21
శారీరక ఆరోగ్యము, 37
రక్షణ ప్రణాళిక, 14, 27, 41, 42
ప్రార్ధన, 13, 20, 41, 42, 49, 55, 56
ప్రవక్తల యొక్క బోధనలు, 13, 35, 41
పవిత్రత 44, 55
ఉపశమన సమాజము 8, 63, 64
పశ్చాత్తాపము, 13, 35, 41, 42, 55
సబ్బాతు దినము, 13
సంస్కారము, 14, 21
లేఖన పఠనము, 13, 16, 21, 34, 41, 55
పరిచర్య, 23, 30, 48, 49, 51
కుట్టుపని, 23, 34, 44, 58
నైపుణ్యములు, 16, 23, 30, 34, 35, 37, 44, 48, 49, 51
ఉపన్యాసము, 28, 35
క్రీడలు, 30
ప్రమాణములు, 41, 42 44, 55, 56, 58
ఒక సాక్షిగా నిలుచుట, 56, 58
తలాంతులు, 28, 30, 34
బోధన, 13, 14, 23, 30, 37, 49
దేవాలయము, 28, 42, 51, 55 58
సాక్ష్యము, 13, 14, 50, 56
సమయ నిర్వహణ, 34
దశమ భాగము, 13, 15, 42
ఐక్యత, 23
వృత్తులు, 30, 35
స్త్రీత్వము, 20, 23, 27, 34, 37, 57
యౌవన స్త్రీల సమాచారము, 42

# స్వంత అభివృద్ధి నివేదిక కాగితము

| | విశ్వాసము | దేవ స్వభావము | స్వంత విలువ | జ్ఞానము | ఎన్నిక మరియు జవాబు దారిత్వము | మంచి కార్యములు | న్యాయబుద్ధి |
|---|---|---|---|---|---|---|---|
| విలువ అనుభవము | | | | | | | |
| విలువ అనుభవము | | | | | | | |
| విలువ అనుభవము | | | | | | | |
| విలువ అనుభవము | | | | | | | |
| విలువ అనుభవము | | | | | | | |
| విలువ అనుభవము | | | | | | | |
| విలువ ప్రాజెక్టు | | | | | | | |

యౌవన స్త్రీత్వపు గుర్తింపు ______________________

తేది

పైన బాక్సులలో, నీవు పూర్తి చేసిన అనుభవము యొక్క సంఖ్యను వ్రాయుము.

# స్వంత అభివృద్ధి సాధించిన యోగ్యతాపత్రము

విలువ అనుభవములను మరియు ప్రతి యౌవన స్త్రీల విలువ
కొరకు విలువ ప్రాజెక్టును నీవు పూర్తిచేసినప్పుడు ఒక చిహ్నమును
పొందెదవు. దానిని క్రింద సరియైన ప్రాంతములో నుంచుము.

విశ్వాసము

దేవ స్వభావము

వ్యక్తిగత విలువ



జ్ఞానము

ఎన్నిక మరియు
జవాబుదారిత్వము

మంచి కార్యములు

న్యాయబుద్ధి

# స్వంత అభివృద్ధి యొక్క ముగింపు

యౌవన స్త్రీత్వపు గుర్తింపు పొందుటకు కావలసిన అవసరములన్నింటిని
నేను పూర్తిచేసితిని. నేను అభివృద్ధిని పొందుటను కొనసాగించినప్పుడు,
నేను పరిశుద్ధ దేవాలయ నిబంధనలను చేసి పాటించెదను,
ఆజ్ఞలను పాటించెదను, ఇతరులకు పరిచర్య చేసెదను,
మరియు నా వరములను మరియు నైపుణ్యములను వృద్ధిచేసి మరియు
పంచుకొనెదను. గృహమును మరియు కుటుంబమును నేను బలపరచెదను.

---

*యౌవనస్తురాలి సంతకము*

---

*తేదీ*

# యౌవన స్త్రీత్వపు గుర్తింపు కొరకు సిఫారసు

---

పేరు

యౌవన స్త్రీత్వపు గుర్తింపు పొందుటకు కావలసిన అవసరములన్నింటిని పూర్తిచేసెను.
"యౌవనుల బలము కొరకు" నందు వివరించబడినట్లు ఆమె యేసు క్రీస్తు
యొక్క కడవరి-దిన పరిశుద్ధుల సంఘము యొక్క ప్రమాణములను
జీవించుచున్నది మరియు యేసు క్రీస్తు యొక్క సువార్త గురించి ఆమె సాక్ష్యమును
బలపరచుకొన్నది. ఆమె తన బాప్తీస్మపు నిబంధనలను పాటించుటకు ఒప్పుకొని
మరియు పరిశుద్ధ దేవాలయ నిబంధనలను చేయుటకు సిద్ధపడుచున్నది.

---

*బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుని యొక్క సంతకము*

---

*తేదీ*

పరిశుద్ధ స్థలములందు
నీవు నిలిచియుండుము,
మరియు ప్రభువు
వచ్చు దినము వరకు
నిలకడగా యుండుము.

*(సి మరియు ని 87:8)*

THE CHURCH OF
JESUS CHRIST
OF LATTER-DAY SAINTS

© 2001 by Intellectual Reserve, Inc.
అన్ని హక్కులు కలిగియున్నది.
భారతదేశములో ముద్రించబడినది.

ఆంగ్ల ఆమోదము: 9/01.
అనువాద ఆమోదము: 9/01.
*Young Women Personal Progress* యొక్క అనువాదము

TELUGU
4 02360 35421 0
36035 421